www.akshratimes.com

తెలుగు దినపత్రిక

# అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

RNI.NO : APTEL/2022/90211

సంపుటి : 03 సంచిక : 352 పేజీలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com బుధవారం 01 - 04 - 2026

Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Gunturu,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool



తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు హైదరాబాద్ వాతావరణ కేంద్రం




## ఇది లక్షద్వీప్ కాదు... వైజాగ్!

- రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్
- ఏపీ పర్యాటక రంగ ప్రమోషన్‌పై మంత్రి లోకేశ్ దృష్టి
- సోషల్ మీడియా వేదికగా ఆకట్టుకుంటున్న ప్రచార వీడియో
- ఇది లక్షద్వీప్ కాదు వైజాగ్ అంటూ ఆసక్తికర పోలికలు
- ప్రకృతి, ఆధ్యాత్మికత, అవకాశాల సంగమం ఏపీ అని ట్వీట్


# 5 పిల్లర్లతో 'ఏపీ హెల్త్ మేనేజ్‌మెంట్ పాలసీ'



- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రతి నెలా 4వ శనివారం 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్‌మెంట్'
- ప్రజారోగ్యంపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష
- ఏడాదిలో 56.40 లక్షల మందికి వైద్య పరీక్షలు లక్ష్యంగా నిర్దేశం
- జూలై నాటికి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు అమలుకు ఆదేశం
- 5 కీలక అంశాలతో 'ఏపీ హెల్త్ మేనేజ్‌మెంట్ పాలసీ' రూపకల్పన
- సిజేరియన్లు 20 శాతానికి మించితే ఆడిటింగ్ చేయాలని స్పష్టం
- సంజీవని ప్రాజెక్టుపై క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష
- గ్రామసభలు, హెల్త్ క్యాంపులు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు ఆదేశం

**అమరావతి :**

మెరుగైన ప్రజారోగ్యం కోసం అందరూ ఉద్యమంలా కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఏప్రిల్ నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, వైద్యాధికారులు ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ప్రతీ నెల 4వ శనివారం 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్‌మెంట్' గ్రామసభలు, హెల్త్ క్యాంపులు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. సంజీవని ప్రాజెక్టుపై క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, సీఎస్ సాయిప్రసాద్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ పాల్గొన్నారు. ఇప్పటికే చిత్తూరు జిల్లా, కుప్పం, నారావారిపల్లెలో సమర్థవంతంగా అమలు అవుతోన్న ఈ ప్రాజెక్టును జూలై కల్లా రాష్ట్రమంతటా అమలయ్యేలా చూడాలని - మిగతా 2 లో



## పార్లమెంటు ముందుకు అమరావతి చట్టబద్ధత బిల్లు

- ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత
- ముందుగా లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టనున్న కేంద్ర హోంశాఖ
- ఏపీ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధ హోదా
- విభజన చట్టంలోని సెక్షన్ 5కు సవరణ చేయనున్న కేంద్రం
- ఇప్పటికే ఏపీ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం
- జూన్ 2, 2024 నుంచి సవరణ అమల్లోకి వచ్చేలా నిబంధన
- లోక్‌సభ ఆమోదం తర్వాత రాజ్యసభ ముందుకు రానున్న బిల్లు

**అమరావతి :**

ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం దిశగా కీలక అడుగు పడింది. నేడు పార్లమెంట్ ముందుకు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు రానుంది. దీని ద్వారా ఏపీకి అమరావతి ఏకైక రాజధానిగా గుర్తింపు లభించనుంది. ఇందుకు అనుగుణంగా నేడు లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ - మిగతా 2 లో




## బీహార్ ఆలయంలో తొక్కిసలాట

- ఎనిమిది మంది భక్తులు మృతి
- నలంద ఆలయంలో ఘోర విషాదం
- ప్రత్యేక ప్రార్థనల వేళ తొక్కిసలాట
- భద్రతా వైఫల్యమే కారణమని భక్తుల ఆరోపణ
- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, విచారణకు ఆదేశం

## అమెరికా సాయం చేయదు మీ ఆయిల్ మీరే తెచ్చుకోండి

- మిత్రదేశాలపై ట్రంప్ ఫైర్
- ఇరాన్‌పై దాడులకు సహకరించని మిత్రదేశాలపై ట్రంప్ ఆగ్రహం
- మీ ఆయిల్‌ను మీరే తెచ్చుకోండి అంటూ 'ట్రూత్ సోషల్'లో పోస్ట్
- అమెరికా నుంచి కొనుగోలు చేయండి లేదా బలవంతంగా తెచ్చుకోండి అని సూచన
- హర్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో పెరిగిన చమురు ధరలు







## కోడి కూర తినేదెలా?

- నేటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా చికెన్ షాప్‌ల బంద్
- పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచాలని చికెన్ షాపు యజమానుల డిమాండ్
- ఇటీవల గతంలో కంటే మార్జిన్‌లు తగ్గించారని ఆవేదన
- కిలో చికెన్‌పై రూ.30 మార్జిన్ ఇవ్వాలని డిమాండ్
- నేడు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాకు పిలుపు

## ప్రపంచ అశాంతికి సాంస్కృతిక వారసత్వమే పరిష్కారం

- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- గాంధీనగర్‌లో సమ్రాట్ సంప్రతి మ్యూజియంను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ప్రపంచ అశాంతికి సాంస్కృతిక వారసత్వమే సమాధానమని వ్యాఖ్య
- వేల ఏళ్ల నాటి జైన కళాఖండాలు, పురాణాలకు నిలయంగా మ్యూజియం
- ఇది కేవలం మ్యూజియం కాదు, సాంస్కృతిక ఆరాధన కేంద్రమన్న ప్రధాని



**ఢిల్లీ :**

ప్రపంచం అస్థిరత్వంతో సతమతమవుతూ, అశాంతి జ్వాలలతో దహించుకుపోతున్న క్లిష్ట సమయంలో సాంస్కృతిక వారసత్వమే మానవాళికి మార్గం చూపుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఇవాళ మహావీర్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లోని కోబా తీర్థ్‌లో ఏర్పాటు చేసిన 'సమ్రాట్ సంప్రతి మ్యూజియం'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ మ్యూజియం ఇచ్చే సందేశం కేవలం భారతదేశానికే కాకుండా యావత్ ప్రపంచానికి అత్యంత కీలకమని అన్నారు. అశోక చక్రవర్తి మనవడు, అహింసా మార్గాన్ని ప్రచారం చేసిన సమ్రాట్ సంప్రతి పేరుతో ఈ మ్యూజియంను ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా సేకరించిన జైన సమాజానికి చెందిన అమూల్యమైన కళాఖండాలను ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు. వీటిలో కొన్ని 1000 సంవత్సరాల కంటే పురాతనమైనవి కావడం విశేషం. దశాబ్దాల పాటు తమ జీవితాలను అంకితం చేసి, భారతదేశం, నేపాల్ నుంచి ఈ కళాఖండాలను సేకరించిన జైన సన్యాసి ఆచార్య పద్మసాగర్ సూరీశ్వర్జీ సేవలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ మ్యూజియం కేవలం కళాఖండాల భాండాగారం మాత్రమే కాదని, ఇది జైన ఆరాధనకు, సంస్కృతికి, వారసత్వ పరిరక్షణకు ఒక శక్తిమంతమైన కేంద్రమని ప్రధాని మోదీ అభివర్ణించారు. కోబా తీర్థ్ ఎంతో కాలంగా శాంతికి, ఆధ్యాత్మిక సాధనకు నెలవుగా ఉందని గుర్తుచేశారు. ఈ మ్యూజియం రూపకల్పనలో వేదాలు, పురాణాలు, ఆయుర్వేదం వంటి భారతీయ సంప్రదాయాలు ప్రతిబింబిస్తాయని, ఇది మన - మిగతా 2 లో




## రేవంత్ ప్రభుత్వంపై కవిత ఫైర్

- కాగ్ గణాంకాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై కవిత మండిపాటు
- రోజువారీ ఖర్చుల కోసం కూడా ఆర్బీఐ ముందు చేయి చాచాల్సిన దుస్థితి ఏర్పడిందన్న కవిత
- గత ఆర్థిక సంవత్సరంలో రెండు రోజులు మినహా 363 రోజులు ఆర్బీఐ నుంచి నిధులు తెచ్చారని విమర్శ
- రాష్ట్రంపై రూ. 8.65 లక్షల అప్పుల భారం మోపారని మండిపాటు

## కేరళకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



- వచ్చే నెలలో కేరళ అసెంబ్లీ ఎన్నికలు
- ప్రచార పర్వంలో దూసుకుపోతున్న పార్టీలు
- స్టార్ క్యాంపెయినర్ గా కేరళకు వెళుతున్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :**

వచ్చే నెలలో కేరళంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. అధికారాన్ని చేజిక్కించుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్ఠానం, కేరళలో ప్రచార పర్వాన్ని - మిగతా 2 లో

# అసెంబ్లీని కుస్తీల పోటీగా మార్చారు

- హరీశ్ రావు ఆగ్రహం
- రేవంత్ రెడ్డి అసెంబ్లీలో 'పహిల్వాన్' భాష మాట్లాడుతున్నారు
- అసెంబ్లీని కుస్తీల పోటీగా మార్చారని మండిపడ్డారు
- అసెంబ్లీలో పాలసీలు ఉంటాయి కానీ కుస్తీ పోటీలు ఉండవని వ్యాఖ్య
- అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడుపుతున్నారని ఆరోపణ
- కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు తేడా లేదని విమర్శ
- రెండున్నర సంవత్సరాలలో రేవంత్ రెడ్డి సభలో మాట్లాడిన ఎన్నో అనాగరిక వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని డిమాండ్
- టీ బ్రేక్ పేరుతో, రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళుతున్నారని హరీశ్ రావు అన్నారు



**హైదరాబాద్ :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలసీలను గాలికి వదిలేసి, పహిల్వాన్ల భాషను మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. అసెంబ్లీలో పాలసీలు ఉంటాయి కానీ పహిల్వాలు, కుస్తీ పోటీలు ఉండవని ఎద్దేవా చేశారు. అసెంబ్లీని కుస్తీల పోటీగా మార్చారని మండిపడ్డారు. కత్తులతో కోలాటంలో తలలు తీసేస్తామని మరో ఎమ్మెల్యే వ్యాఖ్యానించారని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని కోరారు. గడిచిన రెండున్నర సంవత్సరాలలో రేవంత్ రెడ్డి సభలో మాట్లాడిన ఎన్నో అనాగరిక వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వం వైఫల్యాలను నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు. అసెంబ్లీని కూడా ఈ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు నడుపుతోందని - మిగతా 2 లో

# ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థులకు అంతర్జాతీయ గుర్తింపు

## - అభినందించిన పాఠశాల అధినేత దాసం శేషారావు



**శంఖవరం/ప్రత్తిపాడు,మార్చి31.అక్షర టైమ్స్:–** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థులకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత శ్రీ దాసం శేషారావు మాట్లాడుతూ సిల్వర్‌జోన్ నిర్వహించిన అంతర్జాతీయ ఒలింపియాడ్ పరీక్షల్లో దేశవ్యాప్తంగా సుమారు 30 వేల పాఠశాలలు పాల్గొనగా, దాదాపు 1 కోటి 80 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.ఈ పోటీల్లో మా పాఠశాల నుండి మొత్తం 83 మంది విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారని చెప్పారు.ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆఫ్ సైన్స్‌లో 3 గోల్డ్ మెడల్స్,ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆఫ్ మాథమెటిక్స్‌లో 2 గోల్డ్ మెడల్స్, ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లో 1 గోల్డ్ మెడల్ సాధించి మొత్తం 6 గోల్డ్ మెడల్స్ గెలుచుకున్నారని తెలిపారు.అలాగే మ్యాథ్స్, సైన్స్ మరియు ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లలో కలిపి 7 సిల్వర్ మెడల్స్ మరియు 4 బ్రాంజ్ మెడల్స్ సాధించి మొత్తం 17 మెడల్స్ గెలుచుకొని పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విజేతలందరికీ మెడల్స్ మరియు సర్టిఫికేట్స్ అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసి,విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏవో నాగేశ్వరరావు,హెచ్‌ఎం సత్యనారాయణ,లీడ్ ఏసీ ఎమ్ రాణి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు జె వి స్వామి, పి విమల, ఎ శ్రీనివాస్, నూకరాజు, తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.






# శంకవరం ప్రాజెక్ట్ వద్ద పలు సమస్యలను పరిష్కరించాలని ధర్నా చేసిన అంగన్వాడీలు






**శంఖవరం,మార్చి31.అక్షర టైమ్స్:–**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో శంఖవరం ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద నాలుగు గంటల సమయంలో ప్రాజెక్టు వర్కర్స్ హెల్పర్స్ అందరూ ధర్నా నిర్వహించడం జరిగినది.కనీస వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, ఆయనకు మే నెల లో అంగన్వాడి పిల్లలకు వర్కర్స్ కి హెల్పర్స్ కి వేసవి సెలవులు ఇవ్వాలని, ఆయాలకు మార్చి 13వ తారీకు నిచ్చిన జీవో నెంబర్ 5 రద్దు చేయాలని డిమాండ్ చేశారు, ప్రాజెక్ట్ వర్కర్స్ అందరూ ధర్నాలు పాల్గొన్నారు ప్రాజెక్టు లీడర్స్ జీ.బుల్లెమ్మ, బి.రత్నకుమారి,ఆశ సత్యవేణి అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**గోకవరం,మార్చి31.అక్షర టైమ్స్:–**నాలుగు రోజుల క్రితం గోకవరం లోని జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి రాజమండ్రిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందాడు. దీనికి సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి గోకవరం గ్రామానికి చెందిన గోకవరం గ్రామం మురళి నగర్ నివాసి అయిన మంగరౌతు



వెంకట రమణ గోకవరంలోని అటవీ శాఖ కార్యాలయం ఎదురుగా తన స్కూటీపై వస్తుండగా ఎదురుగా వస్తున్న ఒక లారీ అద్దానికి ఢీకొని వెనుక చక్రంలో పడడంతో తీవ్ర గాయాలు పాలయ్యాడు స్థానికులు హుటాహుటిన రాజమండ్రిలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు చికిత్స పొందుతూ మూడు రోజులు మృత్యువుతో పోరాడి సోమవారం రాత్రి మరణించినారు, పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు చేపడుతున్నారు. ఇదిలా ఉండగా మంచి స్వభావం కలిగిన మంగరౌతు వెంకటరమణ మృతి పట్ల గోకవరం గ్రామంలో విషాదం అలముకున్నాయి.

# మహిళల ప్రయాణానికి అండగా మహాలక్ష్మి పథకం

## - ఈసీఐఎల్ బస్టాండ్‌లో అవగాహన కార్యక్రమం : బొంతు శ్రీదేవి యాదవ్





**కాప్రా,మార్చి31.అక్షర టైమ్స్:–**తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ బస్టాండ్‌లో నిర్వహించిన మహాలక్ష్మి పథకం అవగాహన కార్యక్రమంలో బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం ద్వారా 2026 నాటికి మహిళలకు బస్సు ఛార్జీల రూపంలో రూ. 10 వేల కోట్లకు పైగా ఆర్థిక ప్రయోజనం కల్పించినట్లు తెలిపారు. మహిళల ప్రయాణ సౌలభ్యం, భద్రత మరియు ఆర్థిక ఉపశమనం లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు, ప్రయాణికులు పాల్గొని పథకం ప్రయోజనాలపై అవగాహన పొందారు.

# బోడుప్పల్ సర్కిల్‌లో ఆస్తి పన్ను వసూళ్లలో ముందంజ




**ఉప్పల్,మార్చి31.అక్షర టైమ్స్:–** 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను వసూళ్లలో భాగంగా, ముగింపు రోజు (నేడు) వరకు బోడుప్పల్ సర్కిల్‌లో రూ. 86.00 లక్షల పన్నులు వసూలు చేయడం జరిగింది. అదేవిధంగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025–26లో ఇప్పటి వరకు మొత్తం రూ. 45.00 కోట్ల వసూళ్లు నమోదు అయ్యాయి.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14 సర్కిళ్లలో, బోడుప్పల్ సర్కిల్ డిమాండ్ మొత్తంపై అత్యధిక వసూళ్లు సాధించి ముందంజలో నిలిచింది.అలాగే, 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నుల చెల్లింపుల కోసం చెక్కులు "కమిషనర్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్" పేరిట చెల్లించవలసిందిగా గృహ మరియు వాణిజ్య యజమానులకు తెలియజేయబడుతుంది.

# ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్కు బండారి రాజిరెడ్డి నామకరణం



**ఉప్పల్,మార్చి31.అక్షర టైమ్స్:–** ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్కు బండారి రాజిరెడ్డి కారిడార్"గా నామకరణం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎం.ఎస్. నెం.104కు సంబంధించి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఉప్పల్ రింగ్ రోడ్ లో ఉన్న భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా సంబంధిత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మా అన్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సేవలను స్మరించుకుంటూ ఈ నామకరణం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, డా. ఎ.ఎస్. రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, కార్యదర్శి కుమార స్వామి, ఎస్. ఏ. రహీమ్, ఆనంద్, సాయి రెడ్డి, బిఆర్స్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమరావతి ముఖ్యమంత్రి వారి కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడుని కలిసిన రాజానగరం శాసన సభ్యులు బత్తులబలరామకృష్ణ





**రాజానగరం, మార్చి31. అక్షర టైమ్స్:–** రాజానగరం నియోజకవర్గ పరిధిలోని పలు కీలక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వా రిని మర్యాదపూర్వకంగా కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వినతులను అందజేశారు.నియోజకవర్గ ప్రజలు, రైతులు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ క్రింది ప్రధాన అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.1. భూసేకరణ మరియు రెవెన్యూ సమస్యల పరిష్కారం,కోరుకొండ రైతుల భూములు దేవాదాయ శాఖ ఖాతాలో సెక్షన్ 22–ూ (1)(సి ) కింద చేర్చబడ్డాయి. దీనివల్ల భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున కాబట్టి ఇంకా మిగిలి ఉన్నా భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలని కోరారు.సీతానగరం మండలంలో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం కోసం భూములిచ్చిన 94 మంది చిన్న, సన్నకారు రైతులకు గత 8 ఏళ్లుగా నష్టపరిహారం అందలేదు. ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు 6 శాతం వడ్డీతో పరిహారం చెల్లించాలని, మిగిలిన భూములను 22–ఏ నుండి తొలగించాలని విజ్ఞప్తి చేశారు.సాస్కి (ఎస్ ఏ ఎస్ సి ఐ ) రోడ్లకు భూసేకరణ: కోరుకొండ మండలం మధురపూడి గ్రామంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంజూరు చేసిన రెండు గ్రామీణ రోడ్ల నిర్మాణం కోసం 72 సెంట్ల భూమిని త్వరగా సేకరించి పనులు ప్రారంభించేలా చూడాలని కోరారు.2.తాగునీటి ఎద్దడి నివారణ మరియు మౌలిక వసతులు,కోరుకొండ, రాజానగరం మరియు సీతానగరం మండలాల్లో వేసవి కాలంలో తాగునీటి సమస్యలు రాకుండా కొత్త బోరు బావులు, ఆర్ఓ (ూ) ప్లాంట్లు మరియు పైప్‌లైన్ల మరమ్మతుల కోసం రూ. 209.50 లక్షలు (రూ. 2.09 కోట్లు) మంజూరు చేయాలని కోరారు. సీతానగరం మండలం పురుషోత్తపట్నంలో ఉంటూ సుమారు 3.5 లక్షల జనాభాకు దాహార్తి తీరుస్తున్న శ్రీ సత్యసాయి తాగునీటి పథకానికి తక్షణ మరమ్మతులు చేపట్టేందుకు రూ. 14 కోట్ల రూపాయలు కేటాయించి శాశ్వత ప్రాతిపదికన పనిచేసేలా చూడాలని ముఖ్యమంత్రి వారి దృష్టికి తీసుకెళ్లారు.3.రహదారుల విస్తరణ మరియు భవనాల మరమ్మతులు,చారిత్రాత్మక కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వెళ్లే భక్తుల రద్దీ దృష్ట్యా కోరుకొండ – నాగంపల్లి రోడ్డును విస్తరించేందుకు రూ. 3.60 కోట్లు (రూ. 360 లక్షలు) నిధులు మంజూరు చేయాలని కోరారు.శ్రీరాంపురం – పోలీస్ క్వార్టర్స్ రోడ్డును డబుల్ లేన్‌గా మార్చడానికి రూ. 6.50 కోట్లు (రూ. 650 లక్షలు) నిధులతో పాటు, దివాన్ చెరువు రిజర్వ్ ఫారెస్ట్ మీదుగా వెళ్తున్నందున 0.67 హెక్టార్ల అటవీ భూమిని కేటాయించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.శిథిలావస్థకు చేరిన సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన బలోపేతం మరియు మరమ్మతుల నిమిత్తం రూ. 27.50 లక్షల నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.4.కోరుకొండ ఆలయాన్ని టీటీడీ దత్తత తీసుకోవడం,ఎంతో పురాతనమైన మరియు పవిత్రమైన కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాముఖ్యతను గుర్తించి, రాబోయే 2027 గోదావరి పుష్కరాల దృష్ట్యా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ ) చేత దత్తత తీసుకునేలా చర్యలు వేగవంతం చేయాలని కోరారు.ఎన్ డి బి రోడ్ పనులకు నిధులు మంజూరు చేయండి రాజానగరం నియోజకవర్గంలో ఎన్ డి బి నిధుల తో చేపట్టిన మూడు ముఖ్యమైన రహదారి పనులు 1.కాపవరం–ముగల్లా రోడ్ .చినకొండేపూడి నుండి చీపురుపల్లి రోడ్ 3.రాజానగరం నుండి గాదరాడ రోడ్ పనులు చేపట్టాలనీ కోరడం జరిగింది. రాజానగరం నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కి హామీ ఇవ్వడం జరిగింది.

# ఒప్పించి, మెప్పించి కార్యసాధనకు కృషి చేసిన వ్యక్తి ఎంపిడిఓ కిశోర్

## - ఎంపిడిఓ కిశోర్ పదవీ విరమణ సభలో కొనియాడిన నేతలు



**శంఖవరం,మార్చి31.అక్షర టైమ్స్:–**ప్రజా శ్రేయస్సు కోసం ఒక పక్కన అధికారులను, మరో పక్కన ప్రజా ప్రతినిధులను ఒప్పించి, మెప్పించి అభివృద్ధి కార్యక్రమాల కార్య సాధనకు కృషి చేసిన ఘనత ఎంపిడిఓ కిశోర్ కు దక్కుతుందని ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ అన్నారు. శంఖవరం మండలంలోని అన్నవరంలో గల ప్రైవేట్ ఫంక్షన్ హాలులో మండల అభివృద్ధి అధికారి కిశోర్ పదవీ విరమణ పురస్కరించుకుని మండల పరిషత్ అధికారులు, సిబ్బంది ఏర్పాటు చేసిన సన్మాన సభకు ముఖ్య అతిథులుగా ఎంపీపి పర్వత రాజబాబు, టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్, టిడిపి నేతలు వెన్నా శివ, ఈగల దేవుళ్ళు, బద్ది రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ శంఖవరం మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు, తాగునీటి సౌకర్యాల కల్పనలోనూ అధికారులను, రాజకీయ నేతలను సమన్వయం చేసుకుంటూ శంఖవరం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. అధికారులను, నేతలను ఒప్పిస్తూ... మెప్పిస్తూ తాను అనుకున్న రీతిలో అభివృద్ధి చేయడమనేది ఒక గొప్ప వరమని, అది ఎంపిడిఓ కిశోర్ కు మాత్రమే సాధ్యమన్నారు. ఎంపీపి పర్వత రాజబాబు మాట్లాడుతూ ఎంపిడిఓ కిశోర్ ఒక అధికారిగా కాకుండా ఒక ప్రజా సేవకునిగా ప్రజలకు సేవలందించి, ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారన్నారు. ఎన్ని రాజకీయ ఒత్తిడులు ఉన్నప్పటికీ అందరినీ కలుపుకుని పోయే గొప్ప స్వభావం ఎంపిడిఓ కిశోర్ కు ఉందన్నారు. పదవీ విరమణ సభలో ఎంపిడిఓ కిశోర్ మాట్లాడుతూ తాను 36 ఏళ్ళ పాటు ప్రభుత్వ అధికారిగా సేవలందించానని, తన సర్వీసులో 10 స్థానాల్లో బాధ్యతలు చేపట్టానన్నారు. తాను ఎక్కడ పని చేసినప్పటికీ అదే తన స్వగ్రామంగానూ, అక్కడి ప్రజలు తన బంధువులుగా భావించి విధుల నిర్వహణ చేసానన్నారు. తాను విధుల నిర్వహణ చేసిన గ్రామం ఎప్పుడు వెళ్ళినా తనకు బంధువులను కలిసిన ఆనందం కలుగుతుందన్నారు. తనకు విధుల నిర్వహణలో సహకరించిన అధికారులకు, నేతలకు ఎంపిడిఓ కిశోర్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎంపిడిఓ కిశోర్, భారతి దంపతులను ఎంపీపి పర్వత రాజబాబు, టిడిపి నేత పర్వత సురేష్, మండల టిడిపి అధ్యక్షుడు ఈగల దేవుళ్ళు, వైసిపి నేతలు శెట్టిబత్తుల కుమార్ రాజా, వైస్ ఎంపీపి ధారా వెంకటరమణ, పర్వత వివేక్ దుశ్శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం, మండల పరిషత్, సచివాలయాల సిబ్బంది, విద్యాశాఖ, ఆర్ డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్ విభాగాల సిబ్బంది, శంఖవరం మండలం పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ సమావేశాన్ని ఆద్యంతం డిప్యూటి ఎంపిడిఓలు పుష్పమి కీర్తి, నాగలక్ష్మి ఘనంగా ఏర్పాట్లు చేసారు.

# లంపకలోవ హై స్కూల్లో అవగాహన సదస్సు..

## ఎస్ఐ లక్ష్మీకాంతం

**శంఖవరం/ప్రత్తిపాడు,మార్చి31.అక్షర టైమ్స్:–** ప్రత్తిపాడు మండలం లంపకలోవ హై స్కూల్లో ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలు,డ్రగ్స్ వినియోగం, మహిళల భద్రత, అసాంఘిక కార్యకలాపాలు,గుడ్ టచ్,బ్యాడ్ టచ్ వంటి ముఖ్యమైన అంశాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని,అనుమానాస్పద వ్యక్తులతో సంప్రదింపులు చేయకుండా ఉండాలని సూచించారు.ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని అవగాహన కల్పించారు.అలాగే 10వ తరగతి పరీక్షల నిర్వహణ నేపథ్యంలో పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పరీక్షల సమయంలో భద్రతా ఏర్పాట్లు,సీసీ కెమెరాల వినియోగం, బయటి వ్యక్తుల ప్రవేశంపై నియంత్రణ వంటి అంశాలపై చర్చించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని ఎస్సై లక్ష్మీకాంతం తెలియచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల

లంపకలోవ హై స్కూల్లో అవగాహన సదస్సు–ఎస్సై లక్ష్మీకాంతం





**ప్రత్తిపాడు,(ది ఇన్వెస్టిగేషన్):** ప్రత్తిపాడు మండలం లంపక లోవ హై స్కూల్లో ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం, మహిళల భద్రత, అసాంఘిక కార్యకలాపాలు, గుడ్ టచ్,బ్యాడ్ టచ్ వంటి ముఖ్యమైన అంశాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులతో సంప్రదింపులు చేయకుండా ఉండాలని సూచించారు.ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని అవగాహన కల్పించారు.అలాగే 10వ తరగతి పరీక్షల నిర్వహణ నేపథ్యంలో పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పరీక్షల సమయంలో భద్రతా ఏర్పాట్లు,సీసీ కెమెరాల వినియోగం, బయటి వ్యక్తుల ప్రవేశంపై నియంత్రణ వంటి అంశాలపై చర్చించారు.ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుం దని ఎస్సై లక్ష్మీకాంతం తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ఉపా ధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ 2025-2026 బ్యాచ్ కు చెందిన శంఖవరం విద్యార్థులు జేఈఈ,నీట్,ఈఏపీ సెట్ కోచింగ్ కి ఎంపిక



**శంఖవరం,మార్చి31.అక్షర టైమ్స్:–**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో కేంద్రమైన శంఖవరంలో ఏపీ మోడల్ స్కూల్ శంఖవరం విద్యార్థులు జేఈఈ, నీట్, ఈఏపీ సెట్ కోచింగ్ కి ఎంపిక. ఏపీ మోడల్ స్కూల్ శంఖవరంలో ఇంటర్మీడియట్ 2025–2026 బ్యాచ్ కు చెందిన 7 విద్యార్థులు జె. సుమలత, ఎన్. సత్యవేణి, ఆర్. లక్ష్మీ మాధురి, బి. సుధాదేవి కె. భూమిక గంగా రత్నం, జి.విష్ణు వర్షిని డి. మమత విద్యార్థులు ఎన్నికైనట్లు మోడల్ స్కూల్ శంఖవరం ప్రిన్సిపాల్ ఏ. వీర రాజు తెలియజేసినారు. రాష్ట్రవ్యాప్తంగా జేఈఈ, నీట్ కొరకు 100 మంది విద్యార్థులను ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేసినట్లు ప్రిన్సిపల్ తెలియజేసినారు. ఏప్రిల్ ఒకటి నుంచి ఏప్రిల్ 30 వరకు జోన్ బి 3, క్రోసూరు మోడల్ స్కూల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పూర్తి రెసిడెన్షియల్ విధానంలో 100 మంది బాలికలకు ఈ కోచింగ్ సదుపాయాన్ని కల్పించడం జరిగినది. ఎన్నికైన విద్యార్థుల కు అనుభవజ్ఞులైన అధ్యాపకులు నాణ్యమైన శిక్షణ ఇవ్వడం మరియు నాణ్యమైన మెటీరియల్ పంపిణీ చేయడం, ప్రతిరోజు పరీక్షలు నిర్వహించడం, విద్యార్థులకు పోషక ఆహారంతో కూడిన ఆహారం అందించడం జరుగుతాదని ఈ కార్యక్రమంలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలియజేసినారు.

## విద్యాభివృద్ధికి నూతన వేదిక గ్రీన్ హిల్స్‌లో రాధా అధ్యయన మందిరాల ఘన ఆరంభం



**కాప్రా,మార్చి31.అక్షర టైమ్స్:**–మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో విద్యా రంగానికి మరొక ప్రోత్సాహక అడుగు పడింది. కాప్రా డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన "రాధా అధ్యయన మందిరాలు" ఘనంగా ప్రారంభమయ్యాయి. వీధి నెం.1, ప్లాట్ నెం.105లో గౌడ రాధ, గౌడ రవి కిరణ్ ఆధ్వర్యంలో నిర్మితమైన ఈ అధ్యయన కేంద్రం, స్థానిక విద్యార్థులకు ప్రశాంతమైన చదువు వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఏర్పాటైంది.ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భశాస్త్ర శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకట స్వామి ముఖ్య అతిథిగా హాజరై, అధ్యయన మందిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలంటే ప్రశాంత వాతావరణం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అలాంటి వాతావరణాన్ని కల్పించే అధ్యయన మందిరాలు సమాజంలో విద్యాభివృద్ధికి దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బొంతు శ్రీదేవి యాదవ్ మంత్రి కి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు. కార్యక్రమానికి స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై, ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.స్థానికంగా ఇలాంటి విద్యా సదుపాయాల ఏర్పాటుతో విద్యార్థులకు నాణ్యమైన చదువు వాతావరణం అందుబాటులోకి రావడం, భవిష్యత్తులో మంచి ఫలితాలకు దోహదపడనుంది.

## గ్రీన్ హిల్స్‌లో అభివృద్ధి పరుగులు






**మల్లాపూర్,మార్చి31.అక్షర టైమ్స్:**–మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలో రహదారి అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకుడు నెమలి అనిల్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాలనలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఉప్పల్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రీన్ హిల్స్‌లో పనులు మరింత వేగం పుంజుకున్నాయని పేర్కొన్నారు.రోడ్డు పనులు పూర్తయిన అనంతరం స్థానికులకు ప్రయాణ సౌలభ్యం మెరుగుపడటంతో పాటు రోజువారీ ఇబ్బందులు తగ్గుతాయని ఆయన వివరించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. కాలనీ వాసులు కొనసాగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలు కల్పించాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఇంజినీరింగ్ విభాగం సహాయ ఇంజనీర్ సూరజ్, కాలనీ అధ్యక్షుడు దేవిరెడ్డి రంగారెడ్డి, మాజీ అధ్యక్షుడు కొత్త మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి, ఖజాంచి పూర్ణ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల సన్న బియ్యం ఒకేసారి పంపిణీ

**- ఏప్రిల్ 1 నుంచి రేషన్ కార్డు దారులకు సౌకర్యం**



**మెడ్చల్–మల్కాజిగిరి,మార్చి31.అక్షర టైమ్స్:**–మెడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని రేషన్ కార్డు దారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి తెలిపారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు.జిల్లాలో మొత్తం 6,45,442 రేషన్ కార్డులు ఉండగా, వాటిలో నమోదైన 22,17,063 లబ్ధిదారులకు ఈ సౌకర్యం అందించనున్నారు. ఒక్కో వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు సరిపడే విధంగా బియ్యం అందజేయనున్నారు.ఈ పంపిణీ కోసం జిల్లాలోని ఆరు సరఫరా కేంద్రాల ద్వారా బియ్యాన్ని న్యాయ ధర దుకాణాలకు తరలించి, అక్కడి నుంచి లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు చేపట్టారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి లబ్ధిదారులు తమకు కేటాయించిన దుకాణాలకు వెళ్లి, రేషన్ కార్డు మరియు ఆధార్ వివరాలతో మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి పొందవచ్చని అధికారులు తెలిపారు.పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎక్కడైనా అక్రమాలు లేదా అదనపు వసూళ్లు జరిగితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

## మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌లో విరమణ పొందిన అధికారులకు సన్మానం

**- దీర్ఘకాల సేవలకు అభినందనలు విశ్రాంత జీవితం సంతోషంగా గడపాలని సూచన**



**మల్కాజిగిరి,మార్చి31.అక్షర టైమ్స్:**– మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌లో విధులు నిర్వహించి సేవా విరమణ పొందిన ఏడుగురు పోలీస్ అధికారులను కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఘట్కేసర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్ కె. కరుణాకర్ రెడ్డి, ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్‌లో పనిచేసిన పి. సత్యనారాయణ చారి (రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్), అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు ఎన్. జైరాం, వై. సాయిబాబా, ఏ. మూర్తుజా, అలాగే హోమ్ గార్డ్ అధికారులు కె. పద్మారావు, బి. బాలనర్సమ్మలు సేవా విరమణ పొందారు.ఈ సందర్భంగా కమిషనర్ అవినాష్ మహంతి మాట్లాడుతూ, పోలీస్ ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ క్రమశిక్షణతో పనిచేసి ప్రజలకు సేవలందించిన అధికారులను అభినందించారు. సేవా విరమణ అనంతరం ప్రశాంతంగా జీవితం గడపాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అలాగే పెన్షన్ తదితర ఆర్థిక ప్రయోజనాల విషయంలో క్రమబద్ధత పాటించాలని పేర్కొన్నారు. వారికి అందాల్సిన అన్ని ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ (పరిపాలన) ఇందిర, పరిపాలన అధికారి శ్రీనివాస్, ప్రధాన లెక్కల అధికారి శ్రీనివాస్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు సిహెచ్. భద్రా రెడ్డి, సహకార సంఘ డైరెక్టర్ సువర్ణ, వల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రంప యర్రంపాలెం గ్రామంలో పలు కుటుంబాలకు కంబాల చేయూత

**- 40,000 రూపాయలు ఆర్థిక సహాయం, 200 కిలోల బియ్యం పంపిణీ**







**గోకవరం,మార్చి31.అక్షర టైమ్స్:**– గోకవరం మండలం రంపయర్రం పాలెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, ఇటీవలే మృతి చెందిన వారి కుటుంబాలకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేయూత అందించారు. రంప యర్రంపాలెం గ్రామానికి చెందిన రాకుదిటి లక్ష్మీ నారాయణ కాలు విరిగిపోయింది. అతనికి కంబాల శ్రీనివాసరావు 5,000 రూపాయలు, 25 కిలోలు ప్రకటించారు. అలాగే తులసి సత్యనారాయణ భార్య వీర లక్ష్మీ ఇటీవలే మృతి చెందింది. అతని కుటుంబ సభ్యులకు 5,000 రూపాయలు, 25 కిలోల బియ్యం ప్రకటించారు. బొల్లం వెంకటలక్ష్మి టీవి వ్యాధితో బాధపడుతుంది. ఆమెకు 5,000 రూపాయలు, 25 కిలోల బియ్యం ప్రకటించారు. పోలుమాటి రాణి, ఆమె భర్త దుర్గారావు ఇటీవలే మృతి చెందాడు. ఆమె కుటుంబానికి 5,000 రూపాయలు, 25 కిలోల బియ్యం ప్రకటించారు. ఈరెళ్ల అశ్విని కుమారుడికి రెండు చెవులు లేవు అతినికి 5,000 రూపాయలు, 25 కీలోల బియ్యం ప్రకటించారు. యడారి వెంకాయమ్మ ఇటీవలే మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులకు 5,000 రూపాయలు, 25 కిలోల బియ్యం ప్రకటించారు. అంకం భర్తయ్య పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్నాడు. అతినికి 5,000 రూపాయలు, 25 కిలోల బియ్యం ప్రకటించారు. అదేవిధంగా గుర్రం జ్యోతి గర్భవతి ఆమెకు బంధువులు ఎవరూ లేరు. ఒంటరిగా జీవిస్తుంది. ఆమెకు 5,000 రూపాయలు, 25 కిలోల బియ్యాన్ని కంబాల శ్రీనివాసరావు ప్రకటించారు. సోమవారం సాయంత్రం గ్రామానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను రామసేన సభ్యులు పరామర్శించి, కంబాల శ్రీనివాసరావు ప్రకటించిన నగదు, బియ్యాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, కాళ్ళ బుజ్జి, గంటా రాధాకృష్ణ, బత్తిన రామకృష్ణ, కాకర దుర్గారావు, గ్రామస్తులు, రామసేన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రంప యర్రంపాలెం అగ్ని ప్రమాద బాధితులకు కంబాల చేయూత

**- రెండు కుటుంబాలకు 15,000 రూపాయలు నగదు,50 కిలోల బియ్యం పంపిణీ**





**గోకవరం,మార్చి31.అక్షర టైమ్స్:**– గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామంలోని భవాని నగర్ శివారులో కుంజాల రఘుపతి, కుటేటి దుర్గాలకు చెందిన రెండు తాటకిల్లు సోమవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయాయి. బాధితులు కట్టు బట్టలతో వీధిన పట్టారు. ఈ విషయాన్ని కంబాల యువసేన అధ్యక్షులు, ఉంగరాల మణిరత్నం విశ్వ హిందూ ధర్మపరిరక్షణ రామ సేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీని వాసరావు దృష్టికి తీసుకు రాగా ఆయన అందుబాటులో లేనప్పటికీ ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రెండు కుటుంబాలకు 15,000 రూపాయలు నగదు, 50 కిలోల బియ్యాన్ని ప్రకటించారు. వాటిని రామసేన సభ్యులు బీజేపీ నాయకులు బాధితుల వద్దకు వెళ్లి వారికి అందజేసి, వారిని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కంబాల శ్రీనివాసరావు బాధితులను వీడియో కాల్ ద్వారా పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలా ఆదుకుంటామని, ప్రభుత్వ పరంగా రావాల్సిన రాయితీలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, నెల్లి శ్రీను, తుమ్మల బుజ్జి, పదిలం చక్రారావు, కాళ్ళ బుజ్జి, గంటా రాధాకృష్ణ, మండే గౌతమ్, అంబటి శ్రీను, పోతుల కుమారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌లో మహిళల సన్మాన కార్యక్రమం

**డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరు**





**ఘట్కేసర్,మార్చి31.అక్షర టైమ్స్:**–రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో మహిళల సేవలను గౌరవిస్తూ ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని ఘట్‌కేసర్ డివిజన్ బస్ స్టాప్ వద్ద మహిళల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు సుమారు 290 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేయగా,దాని ద్వారా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు సుమారు 10,000 కోట్ల ప్రయాణ చార్జీల ఆదా జరిగిన సందర్భంగా రాష్ట్ర మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు,ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు,ప్రభుత్వ ఆసుపత్రి నర్సులు,కళాశాల విద్యార్థినులను కలుపుకొని ఐదుగురు మహిళలను ఘనంగా సన్మానించారు. తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని,మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్,ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత,బొక్క ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, రాధా కృష్ణ,ఆర్టీసీ అధికారులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో స్వచ్ఛమైన మంచినీరు

**- రూ.11 లక్షలతో ప్యూరీఫైడ్ వాటర్ ఫిల్టర్ ఏర్పాటు**

**- ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్,మార్చి31.అక్షర టైమ్స్:**– గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో స్వచ్ఛమైన మంచినీరు సరఫరాకు వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసినట్టుగా ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ లోని చిరు వ్యాపారులకు, వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో ఏర్పాటు చేసిన ప్యూరీఫైడ్ వాటర్ ఫిల్టర్ ను రజిత పరమేశ్వర్ రెడ్డి చిరు వ్యాపారులతో కలిసి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ మార్కెట్ కు వచ్చిన సమయంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఇక్కడి చిరు వ్యాపారులు కోరారని రజిత పరమేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. ఈమేరకు రూ.11 లక్షల నిధులతో దీనిని ఏర్పాటు చేశామన్నారు. ఇదే కాకుండా దీని నిర్వహణను సైతం పొదుపు సంఘాల మహిళలకు అప్పగించామన్నారు. కార్యక్రమంలో లింగంపల్లి రామకృష్ణ ,సల్ల ప్రభాకర్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి, నోముల సురేష్ మేశెట్టి రాఘవేంద్ర గుప్తా,బుసం రఘునాథ్ రెడ్డి,సేటు,పూజారి,హనుమంతు,తుమ్మల రాజేందర్ రెడ్డి, ఎం శ్రీనివాస్,రాజు,పి హనుమంత్ రెడ్డి, సీఎహ్ దేవేందర్, ఎస్ బాలరాజు, ఎస్ శ్రీనివాస్, ఎస్ తరుణ్, ఎస్ మహేష్,అశ్విన్ రెడ్డి, భద్రప్ప, వెంకటేష్, ప్రసాద్,శ్రీనివాస్,మహేష్, వేణు గోపాల్ రెడ్డి, శేఖర్, మల్లేష్,మోహన్ నాయక్,జనగామ జయ లక్ష్మి , గుండెల్లి అనిత , అడ్ల సుశీల , కొండమడుగు రేణుక ,సువర్ణ ,పీరాంబి , సిద్దమ్మ,లత , బోడ బాలమ్మ, లక్ష్మి భాయ్ , రేణుక , రాధా , పూల లక్ష్మి, వీర మని,మహేహశ్వరి, హేమలత , కవిత ,తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌కు భారీగా నిధుల మంజూరు

**- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రూ.కోటి 29 లక్షల నిధులు**

**- కాలనీ వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్,మార్చ్31.అక్షర టైమ్స్:**–వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. ఏకంగా రూ.1కోటి 29 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి కి, ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తున్న మందుముల పరమేశ్వర్‌రెడ్డికి ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారుత్వరలోనే మిగతా కాలనీలలో అభివృద్ధి పనులకు కూడా భారీ నిధులను మంజూరు చేయించనున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి చెప్పారు.మేడ్చల్ మల్కాజ్గిరి కార్పొరేషన్ లోనే వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా తెలిపారు. మంజూరైన నిధులు.. చేపట్టబోయే పనుల వివరాలు.. రామంతాపూర్ బాగాయత్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లోని సత్యానగర్ కాలనీ, లో రూ.24 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం. లక్ష్మి శ్రీకాంత్ నగర్ కాలనీ లో రూ.41 లక్షల తో అండర్ డ్రైనేజీ నిర్మాణం. వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ రూ.16 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ బాలకృష్ణ నగర్ లో రూ.48 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం మంజూరు చేయించి నాలుగు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి అయా కాలనీ వాసులకు అందజేశారు ఈ కార్యక్రమం లో సత్యానగర్,బాలకృష్ణ నగర్,శ్రీనగర్ కాలనీ,లక్ష్మి శ్రీకాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయలో ప్రతిభోత్సవం

**- విద్యాసాంస్కృతిక రంగాల్లో విద్యార్థుల మెరుపులు**



**మేడ్చల్ కీసర,మార్చి31.అక్షర టైమ్స్:**–మేడ్చల్ జిల్లాలోని జవహర్ నవోదయ విద్యాలయంలో తొలి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ విద్యాలయం, తక్కువ కాలంలోనే విద్యా, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతోంది.కార్యక్రమానికి పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యా విభాగంలో గ్రీష్మంత్, అభినవ్, స్నేహిత్‌లు ప్రతిభ చూపగా, మొత్తం ఉత్తములుగా త్రిభువన్, తన్విజ ప్రశంసలు అందుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు చాణక్య, కృష్ణ, శ్రీకృష్ణదేవరాయలు, ద్రౌపది వంటి పాత్రలతో ఏకపాత్రాభినయాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. దేశభక్తి, సామాజిక అంశాలపై నాటికలు, నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి సరైన మార్గదర్శకత్వం అందిస్తే వారు ఉన్నత స్థానాలకు ఎదుగుతారని పేర్కొన్నారు.వార్షికోత్సవం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు పాఠశాల అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడిందని నిర్వాహకులు తెలిపారు.


## ఈస్ట్ గాంధీనగర్‌లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా



**నాగారం,మార్చి31.అక్షర టైమ్స్:**– మల్కాజిగిరి పరిధిలోని ఈస్ట్ గాంధీనగర్‌లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ వల్లిదేవి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ప్రాంతీయ భక్తులకు ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచింది. ఈ ఆలయంలో స్వామివారు వల్లి, దేవసేన అమ్మవారులతో కలిసి దర్శనమిస్తూ భక్తుల కోరికలను తీర్చే దైవంగా విశ్వసించ బడుతున్నారు. ముఖ్యంగా నాగారం మరియు పరిసర ప్రాంతాల భక్తులు ప్రతి రోజు పెద్ద సంఖ్యలో ఆలయాన్ని సందర్శిస్తూ పూజలు నిర్వహిస్తుంటారు.ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షికోత్సవం సందర్భంగా ఆలయం విశేషంగా అలంకరించబడింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించగా, స్వామివారి కళ్యాణోత్సవం భక్తులను ఆకట్టుకుంది. ఈ ఉత్సవాలు భక్తులకు భక్తి, శాంతి, ఆధ్యాత్మిక పరిపూర్ణతను అందించేలా నిర్వహించబడటం విశేషం. ఈ సందర్భంగా నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి , పూర్వ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి స్థానిక ప్రాంత ప్రముఖులు ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఉత్సవంలో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తుల సమిష్టి సహకారంతో ఆలయ వార్షికోత్సవం విజయవంతంగా నిర్వహించబడిందని నిర్వాహకులు తెలిపారు.


## సేవా కార్యక్రమాలు ద్వారా సమాజానికి మంచి చేయడం హర్షనీయం

**వైవిబిఆర్**



**తోట్ల వల్లూరు,మార్చి31. అక్షర టైమ్స్:**– పామర్రు నియోజకవర్గం, తోట్ల వల్లూరు మండలం, పాముల లంక లో ఇటీవల స్వర్గస్తులైన పాముల పాప ఆదరణ కూడిక సందర్భంగా ఆమె కుమారుడు మాజీ సర్పంచ్ పాముల శ్రీనివాసరావు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి, పాప చిత్రపటానికి పూలమాలవేసి, పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ (వైవిబిఆర్). ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., ఈ వేసవికాలంలో చలివేంద్రాల ద్వారా ప్రజలకు మంచినీటిని అందించడం ఆనందదాయకమని, మన పెద్దవారి గుర్తుగా ఈ విధంగా సేవా కార్యక్రమాలు చేస్తూ పదిమందికి ఉపయోగపడటం మంచి పరిణామం అనీ , ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన మాజీ సర్పంచ్ పాముల శ్రీనివాసరావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట్లవల్లూరు మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం, తెదేపా సీనియర్ నాయకులు గుడపాటి గిరిబాబు, ఎస్సీ సెల్ నాయకులు చింతలపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ/వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలి





**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**మంచిర్యాల,మార్చి31.అక్షర టైమ్స్:-** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామసభలు/వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే గ్రామసభలు వార్డు సభల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏప్రిల్ 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రణాళిక ప్రకారం గ్రామసభలు/వార్డు సభలు నిర్వహించాలని, ఈ సభలకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. గ్రామసభలు/వార్డు సభలు మొదటగా తెలంగాణ గీతంతో ప్రారంభించి, సంబంధిత సర్పంచులు, కౌన్సిలర్లు/కార్పొరేటర్ల ప్రారంభ ఉపన్యాసం తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించాలని తెలిపారు. గ్రామసభలు/వార్డు సభలలో సంబంధిత గ్రామ/వార్డు ప్రజలకి రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. రైతు భరోసా, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించాలని తెలిపారు. అర్హులైన వారికి పథకాలను అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. సభలలో ప్రజలతో మాట్లాడించాలని, గ్రామసభల కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తేదీ నుంచి ప్రారంభించే ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు అల్పాహార పథకం, మధ్యాహ్న భోజన పథకాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. సాంస్కృతిక శాఖ ద్వారా ప్రతి జిల్లాలో కళాకారులు అందుబాటులో ఉన్నారని, వారి ద్వారా ప్రచారం నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఇకపై మ్యానువల్ టోకెన్ల జారీ ఉండదని, ఏప్రిల్ 1వ తేదీ నుండి ఇసుక రవాణాను ఆన్ లైన్ ద్వారా నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు/వార్డు సభల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని, సంబంధిత పత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్ల ద్వారా సభలు నిర్వహించే ప్రాంతాలలో ఫ్లెక్సీలు/బ్యానర్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం కొరకు ఆడియో సిస్టం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేక ఏర్పాట్లు, త్రాగునీరు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. గ్రామసభలు/వార్డు సభలలో స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : ఎమ్మెల్యే యార్లగడ్డ

**- హైదరాబాద్‌కు చెందిన సైంటిఫిక్ బృందంతో నియోజకవర్గ అభివృద్ధిపై చర్చలు..**

**ఆధునిక సాంకేతికతతో ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం**



**విజయవాడ/రూరల్,మార్చి31. అక్షర టైమ్స్:-**గన్నవరం నియోజకవర్గాన్ని ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సైంటిఫిక్ బృందం తో ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. నియోజకవర్గ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రణాళికలపై ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావును హైదరాబాద్ నుండి వచ్చిన సైంటిఫిక్ బృందం విజయవాడలోని కార్యాలయంలో ఎమ్మెల్యే యార్లగడ్డ ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల పరిస్థితిపై సమగ్రంగా చర్చించారు.

గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో ఎదురవుతున్న సమస్యలను వివరంగా పరిశీలించి, వాటికి శాశ్వత పరిష్కార మార్గాలపై సైంటిఫిక్ బృందం సూచనలు అందించింది. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలనే దిశగా చర్చలు జరిగాయి. ప్రత్యేకంగా బ్రహ్మ లింగం చెరువు అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఈ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం, ఎకో రిసార్ట్ ఏర్పాటు, నేచర్ టూరిజం ప్రోత్సాహం, సోలార్ ఎనర్జీ వినియోగం ద్వారా స్వయం సమృద్ధిగా మార్చే అంశాలపై బృందం ప్రణాళికలు వివరించింది. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగేలా, పర్యావరణానికి అనుకూలంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

అలాగే నియోజకవర్గంలో అమలు చేయగలిగే ఇతర అభివృద్ధి ప్రాజెక్టులను కూడా గుర్తించి, వాటిని దశల వారీగా అమలు చేస్తామని తెలిపారు. మొదటి దశలో అత్యవసర ప్రాజెక్టులను ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు, తదుపరి రెండో, మూడో దశల్లో మిగిలిన ప్రణాళికలను కూడా గుర్తించి అమలు చేస్తామని యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు.

గన్నవరం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటామని, సైంటిఫిక్ బృందంతో ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇవ్వడం ద్వారా పేదలకు అండగా నిలబడ్డాం : ఎమ్మెల్యే బోడే ప్రసాద్



**తాడిగడప,మార్చి31.అక్షర టైమ్స్:-** పెనమలూరు నియోజకవర్గం, తాడిగడప మున్సిపాలిటీ, పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన 33 మందికి 16 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నియోజవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్ ప్రతి ఒక్కరిని సమస్య అడిగి తెలుసుకుని చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., 14 కోట్ల 56 లక్షల రూపాయల

ముఖ్యమంత్రి సహాయనిధి 22 నెలల పరిపాలనలో అందజేయటం సామాన్యమైన విషయం కాదన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి సహాయ నిధి అంటేనే ప్రజలు మర్చిపోయేలాగా ప్రభుత్వ ఆసుపత్రిలో బిల్లులు అడిగిన వారిపై కేసులు పెట్టి బెదిరించారన్నారు. ఇది కాకుండా రోజుకి నలుగురైన ఎల్ ఓసి తీసుకువెళ్లి డబ్బులు కట్టకుండా వైద్యం చేయించుకుంటున్నారని అన్నారు .ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయం అందజేస్తున్నారని అన్నారు. సమస్య వచ్చిన వెంటనే మా ఆఫీసులో సిబ్బందిని కలిస్తే తక్కువ ఖర్చుతో వైద్యం అయ్యేవిధంగా వైద్య సిబ్బందితో మాట్లాడుతామన్నారు. ఆర్థిక వెసులుబాటు కలిగిన వారు హెల్త్ పాలసీ తీసుకోవడం వల్ల ఖర్చు లేకుండా వైద్యం చేయించుకోవచ్చు అని సూచించారు. ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరు హెల్త్ పాలసీని తీసుకోవాలని తెలిపారు. చేసిన మేలును మర్చిపోకుండా మేలు పొందినవారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని,కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన జైపూర్ మండల నాయకులు

**- అభివృద్ధి పనులపై వినతి**



**మంచిర్యాల,మార్చి31.అక్షర టైమ్స్:-**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని జైపూర్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో జరిగిన ఈ భేటీలో మండలంలోని పలు అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల కల్పన, అంతర్గత రహదారుల నిర్మాణం, మరియు సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, జైపూర్ మండల సమగ్ర అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని, అవసరమైన నిధుల మంజూరుకు తక్షణమే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో గ్రామ సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు అరిగెల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబల్ల సంపత్ రెడ్డి, అంబల్ల రవి తదితరులు ఉన్నారు.

# శాతవాహనలో ముగిసిన ఆహార విశ్లేషణపై కార్యశాల

**- ఆహార పదార్థాలపై సమగ్ర విశ్లేషణ జరపాలి- ఆచార్య ఉమేశ్**





**కరీంనగర్,మార్చి31.అక్షర టైమ్స్:-**శాతవాహన విశ్వవిద్యాలయంలో ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో ఆహార విశ్లేషణ పద్ధతులు అనే అంశంపై రెండు రోజులకార్యశాల ఘనంగా ముగియగా సభాధ్యక్షులు ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రమాకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ కార్యశాలను బాగా వినియోగించు కున్నారని ఇలాంటి కార్యశాలలు ఇంకా జరగాలని అన్నారు. ముఖ్యఅతిథిగా ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ మాట్లాడుతూ ఆహార విశ్లేషణ పై జరిగిన ఈ కార్యశాల ఆహార పదార్థాల లక్షణాలను అధ్యయనం చేసే ప్రక్రియతో పాటు వివిధ రకాల పరిరక్షించే పద్ధతులను నేర్చుకోవటం మంచిదని దీనితో నాణ్యమైన ఆహారంతో పాటు పోషక పదార్థాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని ఈ ఆహార విశ్లేషణ వల్ల విద్యార్థులలో పరిశోదన పద్ధతులను నేర్చుకోవటమే ప్రధాన లక్ష్యమని, వివిధ రకాల ఆహార పదార్థాలను సేకరించి నిలువచేసే విషయాలపై సమగ్రమైన పరిశోధనలు జరగాలని తెలియజేస్తూ రెండు రోజుల కార్యశాల వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఫుడ్ సైన్స్ విభాగాధిపతి, కార్యశాల కన్వీనర్ డాక్టర్ జోసఫ్ రాజు మాట్లాడుతూ ఈ కార్యశాల వల్ల ఆధునిక పద్ధతులలో ఆహారాన్ని ఎలా నిలువ చేయాలో నేర్చుకోవడం జరిగిందని ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరమైనదని అన్నారు. ఈ రెండు రోజుల కార్యశాలలో నగరంలోని ఎస్.ఆర్.ఆర్ కళాశాల విద్యార్థులు జగిత్యాల లోని గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ విద్యార్థులు పాల్గొనగా వారికీ ప్రశంసా పత్రాలు అందజేయగా అధ్యాపకులు డాక్టర్ హరిత, మస్రత్, సాయిప్రియ ఆ కళాశాల అధ్యాపకులు డాక్టర్ సరసిజ, డాక్టర్ రాజు, డాక్టర్ కిరణ్, డాక్టర్ మధు, డా.అజయ్, డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ నరసింహచారి, డాక్టర్ మల్లారెడ్డి, శ్రీ విద్య పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు ఒక వరం : ఎమ్మెల్యే యార్లగడ్డ



**విజయవాడ/రూరల్,మార్చి31.అక్షర టైమ్స్:-** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక గొప్ప వరమని, ఆపదలో ఉన్న వారికి ఈ నిధి కొండంత అండగా నిలుస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. మంగళవారం విజయ వాడలోని తన కార్యాలయంలో ఆయన ఇరువురు లబ్ధిదారులకు ఎల్.ఓ.సి పత్రాలను అందజేశారు. బాపులపాడు మండలం మడిచర్ల గ్రామానికి చెందిన జువ్వనపూడి ఆరోగ్యమ్మకు రూ. 76,802, అలాగే విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామానికి చెందిన బేతపూడి పాపకు రూ. 1,34,428 విలువైన వైద్య సహాయం మంజూరైంది. ఈ మేరకు సంబంధిత పత్రాలను ఆయన స్వయంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., గతంలో ఎన్నడూ లేని విధంగా అర్హులైన ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆపద సమయంలో వైద్య ఖర్చులు భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సత్వరమే నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్యులకు ఈ సహాయం ఎంతో ఊరటనిస్తుందని అన్నారు.

# సామాజిక సమానత్వం లేకపోతే మత మార్పిడులు తప్పవు

## ఆప్ నేత నేతి మహేశ్వరరావు



**కందుకూరు,మార్చి31.అక్షర టైమ్స్:**-కుల వివక్ష, సామాజిక అన్యాయాలే మత మార్పిడులకు ప్రధాన కారణమని ఆమ్ ఆద్మీ పార్టీ నేత నేతి మహేశ్వరరావు పేర్కొన్నారు. సమానత్వం లేకపోతే ఇటువంటి పరిస్థితులు కొనసాగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం దీనికి ఉదాహరణగా నిలుస్తుందని, ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో దళితులకు ఆలయ ప్రవేశం నిరాకరణ వంటి ఘటనలు కొనసాగుతున్నాయని తెలిపారు. మత మార్పిడి సమస్యకు మూల కారణం కాకుండా, పరిస్థితుల ఫలితమని స్పష్టం చేశారు. సమానత్వం సాధనకు చట్టాలతో పాటు సామాజిక దృక్పథం మారాల్సిన అవసరం ఉందని, మతాల మధ్య విభజన కంటే మానవత్వం ఆధారంగా ఐక్యత పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.




# నిర్లక్ష్యాన్ని సహించను - కలెక్టర్ పి. రాజాబాబు

## మండల స్థాయి అధికారులు స్థానికంగా నివాసము ఉండాలి

## ప్రతి రోజు పారిశుధ్యం, ఉపాధి పనులను పరిశీలించాలి





**అద్దంకి/ఒంగోలు ,మార్చి31. అక్షర టైమ్స్:**-(బ్యూరో, షేక్.కరిముల్లా) : నూతనంగా ఏర్పడిన అద్దంకి రెవెన్యూ డివిజన్ కూడా అభివృద్ధిపరంగా వేగంగా ముందుకు పయనించాల్సిన అవసరం ఉందన్నారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఈ విషయంపై మరింత దృష్టి సారించి సమన్వయంతో పని చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. డివిజన్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలు, రెవిన్యూ అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం అద్దంకి ఆర్డిఓ కార్యాలయంలో కలెక్టర్ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

**నిర్లక్ష్యాన్ని సహించను.....**

ఉపాధి హామీ, పంచాయతీరాజ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షించారు. మండల స్థాయి అధికారులు స్థానికంగా నివాసం ఉంటూ, ప్రతిరోజూ ఉదయం పారిశుద్ధ్యం, ఉపాధి హామీ పనులను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. తాగునీటి సరఫరా, శానిటేషన్ నిర్వహిస్తున్న తీరును రోజుకు ఒక గ్రామం చొప్పున పరిశీలించాలని స్పష్టం చేశారు. తాగునీటి ట్యాంకులను శుభ్రపరచడం, చేతిపంపులకు, కుళాయిలకు అవసరమైన మరమ్మతులు చేపట్టడం, భూగర్భ నీటిమట్టం పెంచడం వంటి పనులలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని హెచ్చరించారు. ఆయా విషయాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐ.వి.ఆర్.ఎస్. సర్వేలో ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెరిగేలా అధికారుల పనితీరు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనులు చేపట్టేందుకు వచ్చే మూడు నెలల కాలాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని చెప్పారు.

**ప్రత్యేక ప్రణాళిక అవసరం.....**

ఎరువులు, రసాయనాల వినియోగాన్ని తగ్గించి పంట దిగుబడులు పెరిగేలా వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. దీనికోసం వచ్చే మూడు నెలల కాలానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. ' రైతన్నా మీకోసం ' కార్యక్రమంలో సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించడం, పంటల మార్పిడి దిశగా వారిని ప్రోత్సహించటం వంటి అంశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. వారానికి మూడు రోజులపాటు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆయన స్పష్టం చేశారు. మండలాల వారీగా నెలకొన్న పరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు.

**ప్రజల్లో సంతృప్తి పెరగాలి....**

ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వెబ్ ల్యాండ్, మ్యుటేషన్, 22(ఏ), ' ఇతరములు ' వంటి రెవెన్యూ సమస్యలపై మరింత దృష్టి సారించాలని చెప్పారు. రెవిన్యూ క్లినిక్ , ' మీకోసం ' కార్యక్రమాల్లో వస్తున్న అర్జీలను పునరావృతం కాకుండా సహేతుకంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. మరిన్ని సమస్యలు తలెత్తకుండా ఎండార్స్ మెంట్ స్పష్టంగా ఉండాలన్నారు. ఈ డివిజన్ లోని 22(ఏ) భూముల సమస్యను సత్వరం పరిష్కరించేలా క్షేత్రస్థాయిలో తాను విస్తృతంగా పర్యటిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశాలలో సిపిఓ సుధాకర్ రెడ్డి, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, డ్వామా పీ.డీ. జోసఫ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఆర్డీవో జాన్సన్, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సువార్తమ్మ, ఏడీఏలు, ఎంపీడీవోలు, తహశీల్దార్ లు, ఎంఏవోలు, ఏపీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ




**దర్శి,మార్చి31.అక్షర టైమ్స్:-** : దర్శి మండలం, తూర్పు వీరాయపాలెం గ్రామం లో మంగళవారం సాయంత్రం టిడిపి నాయకులు ముళ్లమూరి శ్రీనివాసరావు - రమణ ల కుమార్తె మరియు ముళ్లమూరి వెంకట కోటయ్య సోదరి వివాహ శుభ కార్యక్రమం లో దర్శి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని నూతన వధువు గౌతమీ ని ఆశీర్వాదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసినారు. వారితో పాటు దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, సానే సుబ్బయ్య, నాగేశ్వరరావు, కొండలు సుబ్బనరసయ్య, ముప్పారాజు వెంకటేశ్వర్లు, బోడపాటి సూరిబాబు, గ్రామ టిడిపి నాయకులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వంలో పల్లెలు వికసిస్తున్నాయి


## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ




**దర్శి,మార్చి31.అక్షర టైమ్స్:-** దర్శి మండలం, రామచంద్రాపురం గ్రామంలో మంగళవారం సాయంత్రం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సిసి రోడ్ల ప్రారంభోత్సవం మరియు టిడిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు , దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, స్థానిక నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా అభివృద్ధి - సంక్షేమం లక్ష్యంగా ఇచ్చిన ప్రతి హామీని 20 నెలల్లో అమలు చేసిన ప్రజా ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అన్నారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నిరంతరం ప్రజల కోసం ప్రజల అవసరాలు తీర్చేందుకు ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పడుతున్న కష్టం చూస్తున్నాం. గత ఐదేళ్లు ఆంధ్ర రాష్ట్రం విధ్వంసంతో ఆర్థిక సంక్షోభంతో కూరుకుపోగా 20 నెల కాలంలో పాలనను దాడిలో పెడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తూ ప్రతి ఇంటికి ప్రభుత్వం అండగా ఉందన్నారు. ప్రజలు ఎంతో ఆనందంగా సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు. పల్లెల్లో ప్రజలు సఖ్యతతో కులాలకు, మతాలకతీతంగా, రాగద్వేషాల కతీతంగా కూటమి పాలనలో ఆనందంగా జీవిస్తున్నారు. గత ఐదేళు ల్లు ఎలాంటి అభివృద్ధి లేకుండా విద్వంశం చూశామన్నారు. మన నేతల స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంలో కూడా అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళుతున్నామన్నారు. గత ఐదేళ్లు వదిలేసిన ప్రాజెక్టులను ముందుకు తీసుకు వెళుతూ రోడ్లు, డ్రైన్లు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ రానున్న వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. మీలో ఒకరిగా మీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నను అని ఆమె అన్నారు. కూటమి పాలన ఆదరించండి, అభిమానించండి, దీవించండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం జెండాను ఎగురవేయాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు. అనంతరం దాసరి దేవయ్య ఆరోగ్యంగా బాధపడుతుండగా ఆపరేషన్ నిమిత్తం 1,53,088 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఎల్ ఓ సి చెక్కును దేవయ్య కి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేతుల మీదుగా అందజేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, దర్శి రామాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మునగ శ్రీనివాసరావు, నీటి సంఘం డిసి అధ్యక్షులు వెలిగొండరెడ్డి, మరియు రామచంద్రాపురం గ్రామ నాయకులు, మండల, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



# కందుకూరులో నేడు విద్యుత్ నిలిపివేత



**కందుకూరు,మార్చి31.అక్షర టైమ్స్:-** లైన్ పనుల కారణంగా కందుకూరు టౌన్‌లోని 11 కెవి ఎల్ఐసి ఫీడర్ పరిధిలో ఏప్రిల్ 1న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ తెలిపింది. పడమర వడ్డీ పాలెం, బలిజపాలెం, రజకపాలెం, శివకాంత్ కాంప్లెక్స్, ఎల్ఐసి ఆఫీస్, నాంచారమ్మ కాలనీ, కోర్టు ఏరియా, 60 అడుగుల రోడ్‌లోని కొంత భాగం, బలరామయ్య తోట ప్రాంతాల్లో సరఫరా నిలిచిపోతుంది. వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

# వైసీపీని వీడి టిడిపిలో చేరికలు






**దర్శి,మార్చి31.అక్షర టైమ్స్:-** దర్శి మండలం, యర్రఓబనపల్లి గ్రామం లో స్థానిక నాయకులు, ఎస్ సి సోదరులు 10 కుటుంబాల వారు దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ , టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ టిడిపి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించినారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు , దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు స్థానిక నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ 20 నెలల కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి చూసి ప్రజలు అందరూ కూటమివైపు వస్తున్నారని ఇది శుభ సూచకమన్నారు. దర్శి నియోజకవర్గంలో కూటమి పాలనలో కుల మతాలకతీతంగా, వర్గ వైశ్యామ్యాలు లేకుండా అభివృద్ధి ఎజెండాగా సాగుతున్న , నా పయనం, దశ దిశ మార్చే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ని స్ఫూర్తిగా తీసుకొని దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దే లక్ష్యంగా నేను పడుతున్న నిరంతర కష్టానికి ప్రజలందరూ ఆదరించాలని అభిమానించాలని ఆమె పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం జెండా ఎగరవేయాలని అందుకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ముందుకు వెళ్లాలన్నారు. టిడిపి చేరిన వారు మాట్లాడుతూ.. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులపై నమ్మకం, ఎస్ సి లకు ప్రాధాన్యత, వెనుకబడిన వర్గాలకు టీడీపీలో గుర్తింపు లభిస్తుందనే భావన వ్యక్తం చేశారు. దర్శి అభివృద్ధికి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేస్తున్న కృషిని గుర్తించి ఆమెకు అండగా నిలవాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీలో చేరాం, అభివృద్ధికి మా సంపూర్ణ సహకారం ఉంటుందని వారు తెలిపారు.

**టిడిపి లో చేరిన వారు....**

గుంటూరి అశోక్, గుంటూరి యెహోషువ, క్రర రాజేష్, పెరిక నాగరాజు, రాజయ్య, బన్నీ, కోటేష్, చిన్నరాజ్, యేసేబు, ఆదాము.

అనంతరం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చలింద్రం ప్రారంభించి, అన్నదాన కార్యక్రమం ప్రారంభించినారు. ఈ కార్యక్రమం లో గ్రామ టిడిపి నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎం. శ్రీనివాసరెడ్డి, బొగ్గవరపు సుబ్బారావు, కైపు బ్రహ్మారెడ్డి, యోహాను, సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ళ వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# కేబీజీ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

## హాస్టల్ గదులు, భోజనశాల పరిశీలన

## రూముల్లో అపరిశుభ్రం

## ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

## ప్రిన్సిపల్ కు పలు సూచనలు






**వలేటివారిపాలెం, మార్చి31.అక్షర టైమ్స్ : -** వలేటివారిపాలెంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, హాస్టల్ రూములు, బాత్రూములు, వంటగది, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినులను అడిగి, హాస్టల్ లో వసతులు గురించి మాట్లాడారు. బాత్రూములలో నీళ్ళు నిలిచి ఉండడాన్ని ఎమ్మెల్యే చూశారు. అక్కడి నుంచి వచ్చే మురుగునీరు క్లాస్ రూముల పక్కన నిల్వ ఉండడాన్ని గమనించారు. ఇలాంటి అపరిశుభ్ర వాతావరణంలో పిల్లలకు అసౌకర్యంగా ఉంటుందని, ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే బాగు చేయించాలని ఆదేశించారు. అలాగే హాస్టల్ రూమ్స్ లో పేరుకుపోయిన చెత్తను చూసిన ఎమ్మెల్యే మరోసారి ఇలా కనిపిస్తే చర్యలు తీసుకుంటానని గట్టిగా మందలించారు. మధ్యాహ్న భోజనాన్ని కూడా ఆయన పరిశీలించి, మెనూ తప్పక పాటించాలని సూచించారు. విద్యార్థినిలు ఇబ్బంది పడకుండా వరండాలో ఫ్లోరింగ్ ఎత్తు పెంచాలన్నారు. ఎమ్మెల్యే వెంట మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కూనిపాలెం సర్పంచ్ నవులూరి రాజారమేష్, సోమినేని మాల్యాద్రి, పరిటాల శివ తదితరులు ఉన్నారు.

# బంగార ధరలు పెరిగితే వెంటనే అమ్మేసుకోండి

## కీలక హెచ్చరిక జారీ చేస్తున్న ఆర్థిక నిపుణులు..



ప్రస్తుతం బంగారం మార్కెట్ ఒక క్లిష్టమైన, అనిశ్చిత స్థితిలో కొనసాగుతోంది. అంతర్జాతీయంగా అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారం ధరల్లో తీవ్రమైన హెచ్చుతగ్గులకు ప్రధాన కారణమవుతున్నాయి. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. ధరలు ప్రస్తుతం కొంత తగ్గుదల ధోరణిలో ఉండి, ఒక సర్దుబాటు ప్రక్రియ గుండా వెళ్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో త్వరలోనే ఒప్పందం కుదురుతుందని ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ.. క్షేత్రస్థాయిలో ఉద్రిక్తతలు తగ్గకపోవడం, ఇరాన్ ఈ ప్రతిపాదనలను తోసిపుచ్చడం ఇన్వెస్టర్లలో ఆందోళనను పెంచుతోంది.సాంకేతికంగా పరిశీలిస్తే.. ఎంసీఎక్స్ (వీజఅ) మార్కెట్‌లో బంగారం ధరలు ప్రస్తుతం కొన్ని కీలకమైన స్థాయిల మధ్య ఊగిసలాడుతున్నాయి. ఎగువ స్థాయిలో రూ. 1,48,500 నుండి రూ. 1,50,000 వరకు గట్టి నిరోధం కనిపిస్తోంది. ధరలు ఈ రూ. 1,50,000 మార్కును దాటి పైన స్థిరపడితేనే మళ్లీ పాత గరిష్టాల దిశగా దూసుకుపోయే అవకాశం ఉంటుంది.లేనిపక్షంలో అమ్మకాల ఒత్తిడి కొనసాగవచ్చు. ఒకవేళ ధరలు తగ్గడం ప్రారంభిస్తే.. దిగువన రూ. 1,36,000 వద్ద బలమైన మద్దతు లభిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ ఈ స్థాయి కూడా దాటి కిందకు పడిపోతే, ధరలు రూ. 1,28,500 వరకు క్షీణించే ప్రమాదం ఉంది. ఇది ఇన్వెస్టర్లు నిశితంగా గమనించాల్సిన అంశమని చెబుతున్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో మార్కెట్ వ్యూహం విషయానికి వస్తే.. నిపుణులు 'సెల్-ఆన్-రైజ్' (ధరలు పెరిగినప్పుడు అమ్మడం) పద్ధతిని అనుసరించాలని సూచిస్తున్నారు. బలమైన అమెరికా డాలర్, పెరుగుతున్న ట్రెజరీ బాండ్ల రాబడులు బంగారం ధరలపై ఒత్తిడిని పెంచుతున్నాయి. దీనివల్ల బంగారం లాభాలు పరిమితమవుతున్నాయి. అయితే, గత నెల రోజుల్లో ధరలు సుమారు 15 శాతం మేర తగ్గడం వల్ల, దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఇది ఒక మంచి కొనుగోలు అవకాశంగా కూడా కనిపిస్తోంది. ఏదేమైనా, ఒకేసారి పెద్ద మొత్తంలో కాకుండా, చిన్న చిన్న మొత్తాల్లో విడతల వారీగా పెట్టుబడి పెట్టడం సురక్షితమని విశ్లేషకులు చెబుతున్నారు. భారీగా పతనమైన బంగారం, వెండి ధరలు భారీగా పతనమైన బంగారం, వెండి ధరలురాబోయే రోజుల్లో విడుదలయ్యే అమెరికా ఉద్యోగ గణాంకాలు, వినియోగదారుల విశ్వాసానికి సంబంధించిన డేటా మార్కెట్ దిశను నిర్ణయించడంలో కీలకం కానున్నాయి. ఇరాన్ యుద్ధంపై వచ్చే తాజా వార్తలు మరియు హోర్ముజ్ జలసంధి ద్వారా జరుగుతున్న చమురు రవాణాపై నెలకొన్న ఆంక్షలు బంగారం ధరలను ప్రభావితం చేస్తూనే ఉంటాయి. కావున, ట్రేడర్లు అత్యంత అప్రమత్తంగా ఉండి, స్టాప్-లాస్ వంటి జాగ్రత్తలు తీసుకుంటూ లావాదేవీలు నిర్వహించడం ఉత్తమమని చెబుతున్నారు. అంతర్జాతీయ అనిశ్చితి కొనసాగుతున్నంత కాలం బంగారం ధరలలో అస్థిరత తప్పదని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి.

# ఇరాన్ యుద్ధంపై ట్రంప్ సంచలన ప్రకటన

## చారిత్రాత్మక ఒప్పందంపై ఏమన్నారంటే..



పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం 5వ వారానికి చేరుకుంది. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల ఫలితంగా అక్కడ 'పాలన మార్పు' సాధ్యమైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ సంచలన ప్రకటన చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. ఇరాన్ పాత నాయకత్వం స్థానంలో ఇప్పుడు అత్యంత హేతుబద్ధంగా వ్యవహరించే కొత్త సమూహం వచ్చిందని, దీనివల్ల త్వరలోనే టెహ్రాన్‌తో ఒక చారిత్రాత్మక ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు. అయితే, ఈ దౌత్యపరమైన ప్రకటనల వెనుక యుద్ధ తీవ్రత భయంకరంగానే కొనసాగుతోంది.గత నెల రోజులుగా సాగుతున్న ఈ యుద్ధంలో ఇరాన్ విద్యుత్ కేంద్రాలే లక్ష్యంగా దాడులు జరగడంతో.. టెహ్రాన్, దాని పరిసర ప్రాంతాలు పూర్తిగా చీకటిలో మునిగిపోయాయి. దీనికి ప్రతీకారంగా ఇరాన్ తన పొరుగు దేశాలైన కువైట్, సౌదీ అరేబియాపై క్షిపణి దాడులకు దిగింది. కువైట్‌లోని ఒక విద్యుత్ కేంద్రంపై జరిగిన దాడిలో ఒక భారతీయ కార్మికుడు మరణించడం విషాదకరం.అటు సౌదీ అరేబియా తమపైకి వచ్చిన ఐదు బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకున్నట్లు ప్రకటించింది. మరోవైపు, దక్షిణ లెబనాన్‌లో హిజ్బుల్లాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తుండగా, ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళం స్థావరంపై జరిగిన దాడిలో ఒక సైనికుడు మరణించడం అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తోంది.ఇరాన్ మా షరతులకు ఒప్పుకుంది..అణ్వాయుధాలు విడిచిపెడుతోంది..ట్రంప్ సంచలన ప్రకటన..ఇరాన్ మా షరతులకు ఒప్పుకుంది..అణ్వాయుధాలు విడిచిపెడుతోంది..ట్రంప్ సంచలన ప్రకటన..ఈ ఉద్రిక్తతల నడుమ ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ అమెరికాపై తీవ్ర విమర్శలు చేశారు. వాషింగ్టన్ ఒకవైపు శాంతి చర్చలంటూ మాయమాటలు చెబుతూనే, మరోవైపు రహస్యంగా భూతల దాడులకు ప్రణాళికలు రచిస్తోందని ఆయన ఆరోపించారు. అమెరికా సైనికులు ఇరాన్ భూభాగంలోకి అడుగుపెడితే వారిని దహనం చేయడానికి తమ సైన్యం సిద్ధంగా ఉందని హెచ్చరించారు.ఈ యుద్ధం కారణంగా సామాన్య ప్రజల జీవితాలు అతలాకుతలమయ్యాయి. ఎడతెరిపిలేని బాంబు దాడులతో టెహ్రాన్ నగరం మొత్తం కంపిస్తోందని, ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని అక్కడి స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆర్థిక పరంగా ఈ యుద్ధం ప్రపంచానికి పెద్ద ముప్పుగా పరిణమించింది. ప్రపంచ చమురు వాణిజ్యంలో కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ఇంధన మార్కెట్లు సంక్షోభంలో పడ్డాయి. దీని ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు ఆకాశాన్ని తాకాయి. బ్రెంట్ చమురు ధర బ్యారెల్‌కు 115 డాలర్లకు పైగా పెరగగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ 100 డాలర్ల మార్కును దాటింది. ఇజ్రాయెల్ సైతం తన రక్షణ బడ్జెట్‌ను 45 బిలియన్ డాలర్లకు పెంచుతూ యుద్ధం దీర్ఘకాలం కొనసాగేలా సంకేతాలిచ్చింది.ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించేందుకు పాకిస్తాన్ మధ్యవర్తిగా చొరవ చూపుతోంది. ఇస్లామాబాద్‌లో సౌదీ, టర్కీ, ఈజిప్ట్ దేశాల విదేశాంగ మంత్రులతో చర్చలు జరిపిన పాకిస్తాన్, యుద్ధాన్ని ముగించేందుకు 15 సూత్రాల ప్రణాళికను ప్రతిపాదించింది. అమెరికా మరియు ఇరాన్ రెండు దేశాలూ పాకిస్తాన్‌పై విశ్వాసం వ్యక్తం చేయడం కొంత సానుకూల అంశం. అయితే, ఒకవైపు చర్చలు జరుగుతున్నా, అమెరికా తన 'యూఎస్ఎస్ ట్రిపోలి' వంటి భారీ యుద్ధ నౌకలను మధ్యప్రాచ్యానికి పంపడం చూస్తుంటే, దౌత్యం విఫలమైతే భూతల దాడులకు కూడా వెనకాడబోమని ట్రంప్ ప్రభుత్వం హెచ్చరిస్తున్నట్లు కనిపిస్తోంది.

# హోర్ముజ్ జలసంధిని దాటిన మరో రెండు భారత నౌకలు

## మరో మూడు షిప్పులు ఇంకా అక్కడే

దేశంలో గ్యాస్ సంక్షోభం నెలకొన్న వేళ గుడ్ న్యూస్.. భారతదేశానికి ఎల్పీజీ సరఫరా విషయంలో మరో కీలక అప్ డేట్ బయటకు వచ్చింది. దేశానికి దాదాపు ఒక రోజుకు సరిపడా వంటగ్యాస్‌ను తీసుకువెళ్తున్న భారత జెండా కలిగిన రెండు ఎ్రా+ నౌకలు.. ఘర్షణలతో దెబ్బతిన్న హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటాయి.రాబోయే రోజుల్లో భారతదేశానికి చేరతాయని భావిస్తున్నారు. బిడబ్ల్యు టివైఆర్, బిడబ్ల్యు ఇఎల్ఎం అనే ఈ నౌకలు సుమారు 94,000 టన్నుల ఎల్పీజీని రవాణా చేస్తున్నట్లు పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. బిడబ్ల్యు టివైఆర్ మార్చి 31న ముంబైకి చేరనుండగా, బిడబ్ల్యు ఇఎల్ఎం ఏప్రిల్ 1న న్యూ మంగళూరుకు చేరుతుంది.ఇవి ఇటీవల విజయవంతంగా హోర్ముజ్ జలసంధి దాటి భారత జెండా నౌకల జాబితాలో చేరినవి. ప్రస్తుతం ఈ రవాణా మార్గంలో నాలుగు ట్యాంకర్లు ఇప్పటికే భద్రతగా దేశానికి చేరుకున్నాయి, మరో మూడు నౌకలు జలసంధి యొక్క పశ్చిమ భాగంలో ఉన్నాయి. అమెరికా-ఇజ్రాయెల్ సంఘర్షణ కారణంగా ఏర్పడిన అంతరాయాల మధ్య, ఇరాన్ "శత్రుత్వం లేని" నౌకలను జలసంధి దాటడానికి అనుమతించింది.ఇటీవలి రోజుల్లో మరో నాలుగు భారత నౌకలు కూడా సురక్షిత ప్రాంతాలకు చేరినవి. పైన్ గ్యాస్, జగ్ వసంత్ ట్యాంకర్లు 92,600 టన్నుల ఎల్పీజీని మార్చి 26, 28 మధ్య భారత ఓడరేవులకు అందజేశాయి. ముందుగా, ఎం.టి. శివాలిక్, ఎం.టి. నందా దేవి ట్యాంకర్లు వరుసగా మార్చి 16, 17 తేదీలలో ముంద్రా, కాండ్లా ఓడరేవులకు చేరాయి. అదనంగా, ఖూజు నుండి 80,000 టన్నుల ముడి చమురును తీసుకువస్తున్న 'జగ్ లాడ్కి', ఒమన్ నుండి ఆఫ్రికాకు గ్యాసోలిన్ సరుకు తీసుకువెళ్తున్న 'జగ్ ప్రకాష్' కూడా సురక్షితంగా జలసంధి దాటాయి. నిలిపివేత..కేంద్ర ప్రభుత్వం కొత్త ఆదేశాలునిలిపివేత..కేంద్ర ప్రభుత్వం కొత్త ఆదేశాలుభారతదేశం దాదాపు 60 శాతం ఎల్పీజీ అవసరాలను దిగుమతులపై ఆధారపడే దేశం కావడంతో.. ఈ సరఫరాలు తీవ్రమైన వంటగ్యాస్ కొరతకు ఉపశమనం అందిస్తున్నాయి. గత సంవత్సరం దేశం 33.15 మిలియన్ టన్నుల ఎల్పీజీ వినియోగించింది. అందులో దాదాపు 90 శాతం దిగుమతులు పశ్చిమ ఆసియా నుంచి వచ్చాయి. హోర్ముజ్ ప్రాసారం సురక్షితంగా పనిచేస్తుండడంతో, భారత్ ఇతర ప్రత్యామ్నాయ సరఫరాదారుల నుండి కూడా ఎల్పీజీ రవాణా ప్రారంభించింది.ప్రస్తుతం జగ్ విక్రమ్, గ్రీన్ ఆశా, గ్రీన్ సాన్వి అనే మూడు ఎల్పీజీ ట్యాంకర్లు పశ్చిమ హోర్ముజ్ జలసంధిలో ఉన్నాయి.




మరో ఖాళీ నౌక లోడ్ అవుతోంది. సంఘర్షణ ప్రారంభ సమయంలో, ఆ ప్రాంతంలో 28 భారత నౌకలు ఉండగా, ఇప్పటివరకు ఎనిమిది సురక్షిత ప్రాంతాలకు తరలించబడ్డాయి. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ 942 మంది భారతీయ నావికుల భద్రతను నిరంతరం పర్యవేక్షిస్తూ సహాయం అందిస్తోంది. భారతదేశవ్యాప్తంగా ఓడరేవు కార్యకలాపాలు సాధారణంగానే కొనసాగుతున్నాయి, ఎటువంటి రద్దీ నమోదవ్వలేదని అధికారులు తెలిపారు.

# మధ్యతరగతి కష్టాలే నా సక్సెస్ సీక్రెట్!

## వైరల్ అవుతున్న బెంగళూరు యువతి స్టోరీ!

సాధారణంగా మనం ఎవరైనా సక్సెస్ అయ్యారంటే.. వారి వెనుక పెద్ద బ్యాక్ గ్రౌండ్ ఉందేమో అని అనుకుంటాం. కానీ, చాలా మంది విజయాల వెనుక నిశ్శబ్దంగా చేసిన త్యాగాలు, మధ్యతరగతి కష్టాలు దాగి ఉంటాయి. సరిగ్గా ఇలాంటి విషయాలనే గుర్తు చేసుకుంటూ బెంగళూరు కు చెందిన చార్టర్డ్ అకౌంటెంట్ మీనల్ గోయల్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు వేలమంది హృదయాలను గెలుచుకుంటోంది.పాత ఫోటోలు తెచ్చిన జ్ఞాపకాలుమీనల్ గోయల్ ఇటీవల తన తల్లి బీరువా సర్దుతుండగా కొన్ని పాత ఫోటోలు కనిపించాయట. ఆ ఫోటోలు చూడగానే ఆమె తన చిన్ననాటి జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోయారు. అప్పట్లో తన తల్లిదండ్రులు తమ కోసం ఎంతగా కష్టపడ్డారో, ఎన్ని త్యాగాలు చేశారో ఆమెకు అప్పుడు అర్థమైంది. "మాకు వారసత్వంగా పెద్దగా ఆస్తులేమీ రాలేదు.. కానీ మా అమ్మానాన్నలు మాకు ఇచ్చిన మద్దతు, మాపై ఉంచిన నమ్మకం కోట్లతో సమానం" అని ఆమె ఎంతో ఎమోషనల్ గా చెప్పుకొచ్చారు.మిడిల్ క్లాస్ కష్టాలే పెట్టుబడిమధ్యతరగతి కుటుంబాల్లో విలాసాలు ఉండకపోవచ్చు, కానీ బాధ్యతలు చాలా ఎక్కువగా ఉంటాయి. మీనల్ అభిప్రాయం ప్రకారం.. మధ్యతరగతి పిల్లల్లో ఒక రకమైన 'ఆకలి' ఉంటుంది. అది డబ్బు కోసం కాదు, సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలనే తపన. తమకు ఎటువంటి బ్యాకప్ లేదని, సొంతంగానే ఎదగాలని వారికి తెలుసు. అందుకే వారు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటారు. కష్టపడి పైకి రావడంలోని కిక్కు మధ్యతరగతి పిల్లలకే బాగా తెలుస్తుందని ఆమె అన్నారు.ఆస్తి అంటే డబ్బు మాత్రమే కాదుచాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులు ఇవ్వలేకపోయామని బాధపడుతుంటారు. కానీ మీనల్ మాటల్లో చెప్పాలంటే.. పిల్లలకు ఇచ్చే సంస్కారం, ఓర్పు, పట్టుదల అనేవి ఏ ఆస్తికి తీసిపోవు. "నా దగ్గర ఖరీదైన వస్తువులు లేకపోవచ్చు, కానీ నా తల్లిదండ్రులు నా వెనుక ఉన్నారనే ధైర్యం నాకు పెద్ద సెక్యూరిటీ నెట్ లా పనిచేసింది. ఆ ధైర్యమే నన్ను జూా లాంటి కఠినమైన కోర్సును పూర్తి చేసేలా చేసింది" అని ఆమె వివరించారు.అడ్డంకులే అవకాశాలుగా..ఆర్థిక ఇబ్బందులు అనేవి ఎదుగుదలకు ఆటంకం కాదు, అవి ఒక కెటలిస్ట్ (ప్రేరకం) లా పనిచేస్తాయని మీనల్ అభిప్రాయపడ్డారు. వనరులు తక్కువగా ఉన్నప్పుడు మనం ఎలా సర్దుకోవాలో నేర్చుకుంటాం, ఓర్పుగా ఉండటం అలవాటు చేసుకుంటాం. ఈ లక్షణాలే జీవితంలో పెద్ద పెద్ద సవాళ్లు ఎదురైనప్పుడు మనల్ని నిలబెడతాయి. బెంగళూరు లాంటి నగరాల్లో కెరీర్ బిల్డ్ చేసుకోవాలంటే కేవలం తెలివితేటలు ఉంటే సరిపోదు, బలమైన సంకల్పం ఉండాలి.మొత్తానికి మీనల్ గోయల్ స్టోరీ మనకు చెప్పేది ఒక్కటే.. విజయం అనేది బ్యాంకు బ్యాలెన్స్ మీద ఆధారపడి ఉండదు. మన క్యారెక్టర్, మన పట్టుదల మీద ఆధారపడి ఉంటుంది. మీ చిన్నతనం సాధారణంగా గడిచినంత మాత్రాన మీ భవిష్యత్తు కూడా సాధారణంగా ఉండాలని రూల్ లేదు. ఆ సాధారణ జీవితమే మిమ్మల్ని అసాధారణ వ్యక్తిగా మారుస్తుంది.



# అమెరికాలో ఛాయ్ వాలాగా మారిన భారత ఐటీ ఉద్యోగి

## రోజు వారి సంపాదన చూస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే




ఐటీ ఉద్యోగాలు ప్రస్తుత కాలంలో ఉద్యోగ భద్రతను అందించడం లేదు. ముఖ్యంగా ఈ టెక్నాలజీ యుగంలో జాబ్ అనేది దినదిన గండంగా మారింది. ఐటీ కార్మికులు నిరంతరం ఉద్యోగాల తొలగింపు బెదిరింపులకు గురవుతున్నారు. అమెరికా లాగా విదేశాలకు వెళ్లి ఐటీ ఉద్యోగాలు పొందగలిగే భారతీయుల పరిస్థితి అయితే మరింత దారుణంగా ఉంది. ఒకవైపు వీసా ఆంక్షలు, మరోవైపు కంపెనీలు అకస్మాత్తుగా కార్మికులను తొలగించడంతో ఉద్యోగి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది.ఇప్పుడు మనం చెప్పుకోబోయే కథలో అమెరికాలో ఉద్యోగం కోల్పోయిన ఓ యువకుడు జీవితంలో సక్సెస్ ఎలా అయ్యాడు అని.. అవును అమెరికాలో పనిచేస్తున్న ఒక యువకుడు అకస్మాత్తుగా తన ఉద్యోగాన్ని కోల్పోయాడు. అయితే జాబ్ పోయిందని బాధపడకుంగా.. టీ స్టాల్ తెరవడం ద్వారా విజయం సాధించాడు. ఇప్పుడు అతని వీడియోలు సోషల్ మీడియాలో ప్రతిచోటా షేర్ అవుతున్నాయి.ఆ యువకుడి పేరే ప్రభాకర్ ప్రసాద్. అందరూ అతన్ని బీహార్ చాయ్ వాలా, చైగుయ్ అని పిలుస్తారు.చిన్న పట్టణంలో పేద కుటుంబంలో జన్మించిన ప్రభాకర్ ప్రసాద్ జీవితాన్ని కష్టాలతో ప్రారంభించాడు. శీతాకాలంలో వేడి కోసం పప్పు బస్తాల కిందపడ్డ నిద్ర, తల్లిదండ్రుల నిరంతర పోరాటం, ఆర్థిక ఇబ్బందులు ఇవన్నీ అతనికి ఎన్నో పాఠాలు నేర్పాయి. తండ్రి ఎన్నో వ్యాపార ప్రయత్నాలు చేసినప్పటికీ పెద్ద విజయం దొరకలేదు.అయినప్పటికీ ఆ తండ్రి కుమారుడికి విద్యను అందించడంలో ఎప్పుడూ రాజీ పడలేదు.అనుకోకుండా ఓ రోజు ఆయన సోదరుడి కిడ్నాప్ ప్రయత్నం వల్ల కుటుంబం భయంతో బీహార్ వదిలి భోపాల్‌కు వలసవచ్చింది. కొత్త నగరంలో, కొత్త పాఠశాలలో, ఇంగ్లీష్ పదాలు అర్థం కాకపోవడంతో తోటి విద్యార్థులు అతని ఇంగ్లీష్ ఉచ్చారణను చూసి నవ్వేవారు. అయినా అతను పట్టుదలతో ప్రతి రోజు కష్టపడి చదివాడు. చివరికి పరీక్షలో విజయం సాధించాడు. అడ్మిషన్ అతని జీవితం మార్చేసింది.డిగ్రీ పూర్తయిన తరువాత 2008లో మొదటి ఉద్యోగం సంపాదించాడు. కానీ టెక్ పనిలో హృదయం సంతోషం పొందలేకపోయింది. శారీరక వ్యాయామం, జిమ్, మోడలింగ్.. ఇలాంటి చిన్న ఆసక్తులు ఆయనలో ఉత్సాహం, ఆనందాన్ని తెచ్చాయి. ముంబైలో మోడలింగ్ ప్రయత్నాలు, లాంగ్ క్యూలు, చిన్న ఫ్లాట్స్ అన్ని ఓర్పుతో ఎదుర్కొన్నాడు.తర్వాత వీసా కోసం అమెరికా వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. వీసా రెండుసార్లు తిరస్కరించబడినా.. 2014లో అమెరికాలో అడుగుపెట్టగలిగాడు.

# లక్షల జీతం వదులుకొని ఐస్ క్రీం షాప్..!


## అప్పుడు నవ్వుకున్నవాళ్లే ఇప్పుడు మెచ్చుకుంటున్నారట!




జీవితంలో బాగా స్థిరపడటం అంటే ఏంటి ఒక మంచి సాఫ్ట్‌వేర్ కంపెనీలో భారీ జీతం వచ్చే ఉద్యోగం, ఆఫీస్ కారు, అందమైన కుటుంబం.. ఇవే కదా మనందరం అనుకునేది. కానీ బెంగళూరు కు చెందిన ప్రదీప్ కన్నన్ మాత్రం దీనికి భిన్నంగా ఆలోచించారు. ఓరాకిల్ ఇండియా వంటి దిగ్గజ సంస్థలో ఆపరేషన్స్ హెడ్‌గా చేస్తున్న వ్యక్తి.. అకస్మాత్తుగా తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఐస్ క్రీం అమ్ముతానంటే సమాజం ఎలా స్పందిస్తుంది? సరిగ్గా ప్రదీప్ విషయంలో కూడా అదే జరిగింది.అందరూ నవ్వారు.. కానీ ఆయన తగ్గలేదు2019 లో ప్రదీప్ తన సుఖవంతమైన ఉద్యోగాన్ని వదిలేయాలని నిర్ణయించుకున్నప్పుడు అందరూ ఆయనను చూసి నవ్వుకున్నారు. "అంతా సెటిల్ అయ్యాక ఈ ఐస్ క్రీం షాపులేంటి?" అని చాలా మంది ప్రశ్నించారు. కానీ, తనలో ఉన్న వ్యాపార తపన ప్రదీప్ ను ముందుకు నడిపించింది. బెంగళూరు వదిలి తన సొంత ఊరు కరూర్ (తమిళనాడు) వెళ్ళి 'ది ఫలూదా షాప్' ప్రారంభించారు. నేడు ఆ చిన్న షాపు.. ఇండియా, దుబాయ్‌లో కలిపి 18 అవుట్‌లెట్లతో ఒక పెద్ద ఐస్ క్రీం చైన్‌గా ఎదిగింది.మొదటి షాపు పెట్టడానికి ఎంత ఖర్చయ్యిందివ్యాపారం ప్రారంభించాలనుకునే యువత కోసం ప్రదీప్ ఇటీవల తన మొదటి అవుట్‌లెట్ పెట్టుబడి వివరాలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. బెంగళూరు లో ఒక ఫుడ్ అవుట్‌లెట్ ప్రారంభించాలంటే సుమారుగా రూ. 22 లక్షల బడ్జెట్ అవసరమని ఆయన వివరించారు. ఆ ఖర్చుల వివరాలు ఇలా ఉన్నాయి..రెంటల్ డిపాజిట్: రూ.2.4 లక్షలు.ఫర్నిచర్, ఇంటీరియర్స్: దీనికి అత్యధికంగా రూ.10 లక్షలు ఖర్చు చేశారు.లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు: రూ. 60,000.ఇతర పరికరాలు : రూ. 2 లక్షలు.ముడి సరుకులు, ప్యాకేజింగ్: రూ.3.2 లక్షలు.బ్రాండింగ్, మార్కెటింగ్: రూ.1 లక్ష.స్టాఫ్ శాలరీలు (మొదటి నెల): రూ. 80,000.వర్కింగ్ క్యాపిటల్: రూ. 2 లక్షల బఫర్ అమౌంట్ ఉంచుకున్నారు.ప్రదీప్ ఇస్తున్న సలహా"షాపు ఇంటీరియర్స్‌ను ఆర్భాటంగా డిజైన్ చేయాల్సిన అవసరం లేదు. మీ వస్తువు రుచి బాగుండి, కస్టమర్లు మళ్లీ మళ్లీ మీ దగ్గరకు వస్తే అదే నిజమైన సక్సెస్" అని ప్రదీప్ కన్నన్ అంటారు. మీరు కూడా ఏదైనా వ్యాపారం ప్రారంభించాలనుకుంటే కేవలం సమాజం ఏమనుకుంటుందో అని భయపడకుండా ముందడుగు వేయడమే విజయానికి తొలిమెట్టు.

# ఒకప్పుడు డెలివరీ బాయ్.. ఇప్పుడు కోటీశ్వరుడు!

## డిగ్రీతో పనిలేదు, తెలివితేటలు ఉంటే చాలు!



మనలో చాలామంది "మంచి డిగ్రీ ఉంటేనే సెటిల్ అవుతాం" అని నమ్ముతుంటారు. కానీ, ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్ (తీవఅఎఱఅస్త్ర) లో ఉన్న ఒక యువకుడి కథ చూస్తే.. సక్సెస్‌కు కావాల్సింది సర్టిఫికెట్లు కాదు, సరైన సమయంలో తీసుకునే నిర్ణయాలని అర్థమవుతుంది. కేవలం రూ. 21,000 జీతంతో మొదలుపెట్టి, నేడు ఏకంగా రూ. 60 కోట్ల డీల్స్ క్లోజ్ చేసే స్థాయికి ఎదిగిన ఒక డెలివరీ బాయ్ సక్సెస్ జర్నీ ఇప్పుడు నెట్టింట సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.కష్టాల కడలిలో తొలి అడుగులుకరోనా కష్టకాలంలో ఉద్యోగ మార్కెట్ అంతా అతలాకుతలమైన వేళ, ఆ యువకుడికి వేరే ఆప్షన్ లేక ఒక ఫైనాన్షియల్ సంస్థలో 'డాక్యుమెంట్ ఎగ్జిక్యూటివ్'గా చేరాడు. పేరు వినడానికి చాలా రిచ్‌గా ఉన్నా నిజానికి అది ఒక డెలివరీ బాయ్ లాంటి ఉద్యోగం. ఢిల్లీలో మండుతున్న ఎండలు, వణికించే చలిని లెక్కచేయకుండా క్లయింట్ల దగ్గర నుంచి ఫైళ్లు సేకరించి బ్యాంకులకు అందించడమే అతని పని. నాలుగున్నరేళ్లు కష్టపడితే అతని జీతం రూ. 18,000 నుంచి కేవలం రూ. 21,000 కి మాత్రమే పెరిగింది.టర్నింగ్ పాయింట్: ఆ ఒక్క పరిచయం జీవితాన్నే మార్చేసింది!ఒక ఛార్టర్డ్ అకౌంటెంట్ తో ఏర్పడిన పరిచయం అతని జీవితాన్ని మలుపు తిప్పింది. స్వతంత్రంగా ఫండింగ్ కేసులు తీసుకురావాలని, వచ్చిన లాభాన్ని 50-50 నిష్పత్తిలో పంచుకుందామని ఆ జూా ఆఫర్ ఇచ్చాడు. ఇది గమనించిన ఆ యువకుడు, ఫీల్డ్ వర్క్ చేస్తున్నప్పుడు తను సంపాదించిన నెట్‌వర్క్ ను వాడుకోవడం మొదలుపెట్టాడు. మెల్లగా లోన్ ప్రాసెస్, బ్యాంకింగ్ రూల్స్, ఫైనాన్షియల్ కన్సల్టెన్సీలో పట్టు సాధించాడు.నేడు వందల కోట్ల టర్నోవర్ప్రస్తుతం అతను కేవలం కాగితాలు మోసే వ్యక్తి కాదు, ఒక సక్సెస్‌ఫుల్ ఫైనాన్షియల్ కన్సల్టెంట్. ప్రాజెక్ట్ ఫండింగ్, ఈక్విటీ ఫండింగ్, మెర్జర్స్ అండ్ అక్విజిషన్స్ వంటి హై-టికెట్ డీల్స్ నిర్వహిస్తున్నాడు. తాజాగా రూ. 60 కోట్ల డీల్ క్లోజ్ చేయడమే కాకుండా హోటళ్లు, హాస్పిటల్స్ కొనుగోలు, విక్రయాల రంగంలోకి కూడా అడుగుపెట్టాడు. ఇప్పుడు అతని వార్షిక ఆదాయం రూ. 1-2 కోట్ల మధ్యలో ఉందంటే ఆశ్చర్యం కలగక మానదు.సోషల్ మీడియా రెస్పాన్స్‌రెడిట్ వేదికగా అతను పంచుకున్న ఈ స్టోరీ ప్రస్తుతం ఇంటర్నెట్ లో విపరీతంగా్ తీవఅఎఱఅస్త్ర అవుతోంది. "మార్కెట్ కు నీ డిగ్రీతో పనిలేదు, నువ్వు పనిని ఎంత పర్ఫెక్ట్ గా డెలివరీ చేస్తావనేదే ముఖ్యం" అన్న అతని మాటలు యువతకు పెద్ద ఇన్స్పిరేషన్ గా నిలుస్తున్నాయి. నెటిజన్లు "అద్భుతమైన జర్నీ బ్రదర్.. నీ కష్టం ఇతరులకు స్ఫూర్తి" అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు.

# సౌత్ సినిమాలు చూడటాన్ని ఎంజాయ్ చేస్తా!



స్టార్ హీరోయిన్ రవీనా టండన్ కూతురు రాషా తడానీ అప్పుడే పెద్ద సెలబ్రిటీ అయిపోయింది. చేసింది ఒక్క సినిమా (ఆజాద్)నే అయినా ప్రేక్షకుల్లో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఇక ఆజాద్ మూవీలో ఉయి అమ్మా పాటలో డ్యాన్స్‌తో ఇరగదీసి సెన్సేషన్ అయింది. ఈ బ్యూటీ శ్రీనివాస మంగాపురం మూవీతో తెలుగులో ఎంట్రీ ఇవ్వనుంది. సూపర్‌స్టార్ కృష్ణ నటవారసత్వాన్ని కొనసాగిస్తూ ఘట్టమనేని జయకృష్ణ (రమేశ్‌బాబు తనయుడు) వెండితెరకు హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఈ మూవీలో రాషా తడానీ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా ఆమె మాట్లాడుతూ.. నాకు దక్షిణాది సినిమాలు చూడటమంటే చాలా ఇష్టం. ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్, మహేశ్‌బాబు.. ఇలా అందరి సినిమాలు చూస్తుంటాను. వాళ్ల సినిమాలన్నీ కొత్త అనుభూతినిస్తాయి. ఇప్పుడదే ఇండస్ట్రీలో భాగం కావడం సంతోషంగా ఉంది. దీన్ని నేను ఎంజాయ్ చేస్తున్నాను.

**హీరోయిన్స్ కూడా..**

హీరోలే కాదు, అక్కడ హీరోయిన్స్ రష్మిక మందన్నా, శ్రీలీల.. ఇలా అందరూ స్ఫూర్తిదాయకంగా ఉంటారు. అలాంటి సినీ ప్రపంచంలో భాగమయ్యే అవకాశం లభించినందుకు గర్వంగా ఉంది. నా జర్నీ చక్కగా ముందుకు సాగుతుందనుకుంటున్నాను అని చెప్పుకొచ్చింది. శ్రీనివాస మంగాపురం విషయానికి వస్తే.. ఆర్ఎక్స్ 100, మంగళవారం ఫేమ్ అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ ఈ ఏడాదే విడుదల కానుంది. మరోవైపు రాషా.. లైకే లైకా అని ఓ హిందీ మూవీ కూడా చేస్తోంది.

# శరవణన్ 'లీడర్' రిలీజ్ డేట్ కన్ఫార్మ్




తమిళనాడుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త లెజెండ్ శరవణన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'లీడర్' విడుదలకు సిద్ధమైంది. 50 ఏళ్ల వయసులో 'లెజెండ్' సినిమాతో వెండితెరకు పరిచయం అయిన ఆయన, ఆ చిత్రం తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని ఇప్పుడు ఈ కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్‌ను చూస్తుంటే ఇది ఒక భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తండ్రి-కూతురు మధ్య ఉండే సెంటిమెంట్ ఈ చిత్రంలో ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని కూడా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఆర్ఎస్ దురై సెంథిల్‌కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పాయల్ రాజ్‌పుత్ హీరోయిన్‌గా నటించగా, శ్యామ్, ఆండ్రియా, సంతోష్ ప్రతాప్, లాల్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. లెజెండ్ శరవణన్ తన స్వంత నిర్మాణ సంస్థ 'ది లెజెండ్ న్యూ శరవణ స్టోర్స్' బ్యానర్‌పై ఈ చిత్రాన్ని భారీగా నిర్మించారు. ఈ సినిమాను తమిళ్ మరియు తెలుగు భాషల్లో ఏకకాలంలో విడుదల చేయనున్నారు.

# గోపీచంద్ మలినేని మాస్ కౌంటర్!



నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ 'ఔ꞉ఐ-111'. 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ గ్యాంగ్‌స్టర్‌గా నటిస్తున్న ఈ సినిమాలో ఇప్పటికే లేడీ సూపర్ స్టార్ నయనతార మెయిన్ హీరోయిన్‌గా ఖరారైన సంగతి తెలిసిందే. తాజాగా, ఈ చిత్రంలో మరో యంగ్ బ్యూటీని ఎంపిక చేసుకున్నట్లు పలు పోస్టులు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. సెకండ్ పార్ట్ కోసం మరో హీరోయిన్ అవసరమని, ఆ పాత్ర కోసం డింపుల్ హయాతిని ఎంపిక చేసినట్లు టాక్. అయితే డింపుల్ హయాతి ఎంపికపై ఒక నెటిజన్ సీరియస్ అవుతూ .. "ఇంత హైప్ ఉన్న సినిమాను ఎలా చెడగొట్టాలో మేకర్స్‌ను చూసి నేర్చుకోవాలి. డింపుల్ బదులు రవీనా టాండన్‌ను తీసుకుంటే బాగుండేది, ఇదొక బ్లండర్ మిస్టేక్" అంటూ పోస్ట్ పెట్టాడు. దీనిపై దర్శకుడు గోపీచంద్ మలినేని చాలా కూల్‌గా, సెటైరికల్‌గా స్పందించారు. సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన ఒక ఫేమస్ మీమ్ వీడియోను షేర్ చేస్తూ.. "మీకేమన్నా చెప్పారా ఎవరైనా.. నేనెవరికీ చెప్పలేదండి!" అనే డైలాగ్‌తో కౌంటర్ ఇచ్చారు. ఈ పోస్ట్ ద్వారా డింపుల్ హయాతిని తీసుకున్నారనే వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. దీంతో ఆ రూమర్లకు చెక్ పడినట్లయింది. అయితే, అసలు ఆ రెండో హీరోయిన్ ఎవరు? అనే ఉత్కంఠ ఇప్పుడు నందమూరి అభిమానుల్లో నెలకొంది.

# హీరో వెంకట్ 'హరుడు' రిలీజ్ ఎప్పుడంటే?



శ్రీ సీతారాముల కల్యాణం చూతము రారండి, అన్నయ్య, ప్రేమ కోసం, శివ రామరాజు తదితర సినిమాలతో అప్పట్లో సక్సెస్ అందుకున్న హీరో వెంకట్.. తర్వాత అడపాదడపా మూవీస్ చేస్తూనే ఉన్నాడు. గతేడాది రిలీజైన 'ఓజీ'లోనూ పవన్ కల్యాణ్‌కి అన్నగా నటించాడు. ఇతడు హీరోగా చేసిన 'హరుడు' సినిమా విడుదలకు సిద్ధమైంది. రాజ్ తాళ్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాకు డాక్టర్.దిక్కల లక్ష??మణ్ రావు, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి నిర్మించారు. ఇప్పటికే టీజర్ రిలీజ్ చేశారు. తాజాగా మే 8న చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. హెబ్బా పటేల్ , సలోని , నటాషా , అలీ తదితరులు కీలక పాత్రలు పోషించారు.




## రాంచరణ్ ఆర్‌సీ 17 క్రేజీ న్యూస్.. మరో మ్యూజిక్ డైరెక్టర్‌తో చర్చలు !

టాలీవుడ్‌లో సుకుమార్ -రాంచరణ్ కాంబినేషన్‌లో వచ్చిన రంగస్థలం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిందని తెలిసిందే. ఈ క్రేజీ కాంబోలో మరోసారి ఆర్‌సీ 17 సందడి చేయనుంది. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కించనున్న ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని వార్తలు కూడా వచ్చాయి. అయితే తాజాగా మరో ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం కోసం మరో మ్యూజిక్ డైరెక్టర్ పేరును పరిశీలిస్తున్నట్టు ఓ అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇంతకీ అతడెవరో తెలుసా..? ధురంధర్ మ్యూజిక్ డైరెక్టర్ శశ్వత్ సచ్‌దేవ్. రాంచరణ్ నిర్మాతగా నిఖిల్ హీరోగా నటిస్తోన్న ఇండియా హౌస్ చిత్రానికి కూడా శశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందిస్తున్నాడు. ఇదే నిజమైతే ఆర్‌సీ 17పై అంచనాలు మరింత పెరిగిపోవడం ఖాయమైనట్టే. మరి రాబోయే రోజుల్లో రాంచరణ్-సుకుమార్ టీం నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి. రాంచరణ్ ప్రస్తుతం పెద్ది సినిమాలో నటిస్తున్నాడని తెలిసిందే.. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ డ్రామా గా వస్తోన్న ఈ చిత్రానికి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన దర్శకత్వం వహిస్తున్నాడు. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. పెద్ది ఏప్రిల్ 30న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పెద్ది చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.



# ఓటీటీలోకి ధురంధర్ బ్యూటీ 'యుఫోరియా'..

## ఇంతకీ ప్లాట్‌ఫాం ఏంటో తెలుసా?

టాలీవుడ్ డైరెక్టర్ గుణశేఖర్ దర్శకత్వంతో తెరకెక్కిన చిత్రం యుఫోరియా సోషల్ డ్రామా నేపథ్యంలో హోం బ్యానర్ గుణ హ్యాండ్ మేడ్ ఫిలిమ్స్‌పై నీలిమ గుణ తెరకెక్కించిన ఈ మూవీలో పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గౌతమ్ వాసు దేవ్ మీనన్ జయదేవ్ నాయర్ పాత్రలో నటించగా.. భూమికా చావ్లా కీలక పాత్ర పోషించింది. ధురంధర్ భామ సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి, లిఖిత యలమంచిలి, అడ్డాల పృథ్వీరాజ్, కల్ప లత ఇతర కీలక పాత్రల్లో నటించారు. 2026 ఫిబ్రవరి 6న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ కమర్షియల్ సక్సెస్ అందుకోలేకపోయినా.. ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంది. అయితే ఈ చిత్రానికిగాను ఉత్తమ సహాయ నటిగా భూమికా చావ్లా, ఉత్తమ కథా రచయితగా గుణశేఖర్ రెండు గద్దర్ అవార్డులను అందుకున్నారు. కాగా ఈ చిత్రం ఇక ఓటీటీలో తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయింది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం ఈటీవీ విన్‌లో ప్రీమియర్ కానుంది. యుఫోరియా ఏప్రిల్ 2 నుంచి స్ట్రీమింగ్ కానుంది. 8 వారాల థియాట్రికల్ విండో తర్వాత ఓటీటీలోకి రాబోతున్న ఈ సినిమా ఎలాంటి రెస్పాన్స్ రాబట్టుకుంటునేది ఆసక్తికరంగా మారింది.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com